
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 07, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు





# బైబై గణేశా..!

## కనుల పండువగా గణేష్ శోభాయాత్ర



**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) :** ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రులు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మూడు రోజులుగా గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఒకవైపు పోలీస్ శాఖ మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు నిమజ్జన కార్యక్రమాలకు తగిన ఏర్పాట్లు చేశారు. పోలీస్ అధికారులు గట్టి నిఘా ఉంచారు. నిమజ్జన ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటంతో పాటు పోలీసు బందోబస్తు పెంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆపశృతి చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సంవత్సరం ముందు నుండే పలు నియమ నిబంధనలు పెట్టడంతో ఉత్సవ కమిటీ సభ్యులకు కూడా ఉత్సవాల నిర్వహణలో జాగ్రత్త పడ్డారు.

- ముగిసిన నిమజ్జనం
- ప్రశాంతంగా నిమజ్జన వేడుకలు
- అధికారుల నిరంతర పర్యవేక్షణ
- నిమజ్జన ప్రాంతాల్లో పెంచిన నిఘా
- భారీగా ధర పలికిన లడ్డూ వేలం పాటలు

ఏమాత్రం అపశృతి చోటు చేసుకున్న ఉత్స వ కమిటీ సభ్యులదే బాధ్యత అని అధికారులు పేర్కొనడంతో జాగ్రత్తలు తీసుకొని నవరాత్రి వేడుకలను ప్రశాంత వాతావరణంలో ముగించారు. ఈనెల 4, 5, 6 తేదీలలో నిమజ్జనం జరిగింది. నల్లగొండ జిల్లాలోని 33 మండలాల్లో 8 మున్సిపాలిటీల పరిధిలో, సూర్యాపేట జిల్లాలోని 23 మండలాలు ఐదు మున్సిపాలిటీల పరిధిలో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఆరు మున్సిపాలిటీల పరిధిలో శనివారంతో నిమజ్జనం ముగిసింది.

2 లో..





2 లో..

## చిన్నారులు కష్టపడి చదివి జీవితంలో..

# మంచి స్థానం సాధించాలి

**రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్**

**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:**

నల్గొండ జిల్లా కేంద్రంలోని పానగల్‌లో ఉన్న చారుమతి చైల్డ్ కేర్ సెంటర్‌ను గజాల అంజుమ్ అక్తర్‌తో కలిసి సందర్శిం చారు. చైల్డ్ కేర్ సెంటర్ లోని చిన్నారులను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ.. జీవితం ఘర్షణలతో కూడుకొని ఉన్నదని, ప్రతి ఒక్కరు కష్టపడి చదివితేనే ముందుకు వెళ్తారని, ముఖ్యంగా పిల్లలు తప్పనిసరిగా చదువుకోవాలని అన్నారు. చదువుకునెందుకు ప్రభుత్వం అనేక అవకాశాలు, సౌకర్యాలను కల్పిస్తు న్నదని వాటిని స ద్వినియోగం చేసుకో వాలని, భారత రాజ్యాంగం చదువుకునే హక్కును కల్పించిందని అన్నారు. గొప్పవారు కావాలనే పట్టుదల, సంకల్పం తో చదువుకోవాలని, ఎవరి భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉంటుందని, అప్పుడే సమాజంలో గౌరవంగా బతకగలు



2వ పేజీలో..

## గ్రామ పాలన అధికారులు పనిపై పూర్తి శ్రద్ధ వహించి

# విధులు నిర్వర్తించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త సెప్టెంబర్ 0 6

గ్రామ పాలన అధికారులు పనిపై పూర్తి శ్రద్ధ వహించి విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ కు హాజరై మాట్లాడుతూ గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ ను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు

## ఇందిరమ్మ ఇండ్లకు మేస్త్రీల రేట్లను కట్టడి చేయాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**బీబీనగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:**

మండలంలోని గూడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులను శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



2వ పేజీలో..

## బైబై గణేశా..!

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆదివారం రాత్రి చంద్రగ్రహణం ఉండటంతో ఇక నవరాత్రులు నిర్వహించవద్దని వేద పండితులు పేర్కొనడంతో శనివారం నిమజ్జన కార్యక్రమాలకు ముగింపు పలికారు. చెరువులు, రిజర్వాయర్లు, కాలువల వద్ద తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు నిఘా ఉంచారు. సూర్యాపేట జిల్లాలో 3250 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. మూడు రోజులుగా రోజుకు కొన్ని విగ్రహాలను నిమజ్జనం చేశారు. వాహనాలపై విగ్రహాలను ఏర్పాటు చేసి గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. మేళ తాళాలతో నృత్యం చేస్తూ విగ్రహాలను ఊరేగించారు. పిల్లలు పెద్దలు యువకులు ఈ ప్రదర్శనలో పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు. మహిళలు కోలాటాలు వేస్తూ పాటలు పాడుతూ శోభాయాత్ర లో పాల్గొన్నారు. నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం పాటలు వేశారు. ప్రతి వినాయక విగ్రహం వద్ద వేలం పాటలు పెద్ద ఎత్తున పాడారు. వేల రూపాయల్లో లడ్డూ వేలం పాట పలికింది. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పూల సెంటర్ వద్ద భానుపురి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద లడ్డు వేలం పాట రూ. 2.20 లక్షలకు పాడారు. గ్రామాలలో లడ్డు వేలం పాట వేల రూపాయలకు దక్కించుకున్నారు. నడిగూడెంలో రూ. 32 వేలకు లడ్డు వేలం పాట పాడారు. నిమజ్జనానికి ముందు వినాయక విగ్రహాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. సూర్యాపేట లో ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి, టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వేనారెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు వినాయక పూజల్లో పాల్గొన్నారు. అదేవిధంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రాలలో ఎమ్మెల్యేలు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు వినాయక విగ్రహాల వద్ద నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువుతోపాటు రత్నపురం వద్ద మూసి రిజర్వాయర్ ,కోదాడ పెద్ద చెరువు వద్ద, మట్టపల్లి బ్రిడ్జి వద్ద, పాలకవీడు మండలం కృష్ణా నది ఆహంకాల గూడెం వద్ద, నేరేడుచర్ల పరిధిలోని చిల్లేపల్లి మూసి బ్రిడ్జి వద్ద నిమజ్జనాలు నిర్వహించగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి వరకు నిమజ్జనం జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆయా జిల్లా కేంద్రాల్లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా జరుగుతున్న శోభయాత్రలను పోలీసు అధికారులు పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాలను పోలీసులు నిరంతరం పర్యవేక్షించారు. ఆయా జిల్లాల ఎస్పీలు పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. సూర్యాపేట జిల్లాలో 1500 మంది పోలీసులతో నిమజ్జనం జరిగే ప్రాంతాలలో బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా భారీ సంఖ్యలో పోలీసు బలగాలను నిమజ్జన ప్రాంతాలలో బందోబస్తు ఉంచారు. డీజే లకు అనుమతి ఇవ్వలేదు. డీజే లతో ప్రాణాలకు సైతం ముప్పు వస్తుండడంతో పోలీస్ శాఖ అధికారులు నిఘా ఉంచి డీజే లను నిషేధించారు. ఉపయోగించిన వారిపై కేసులను కూడా నమోదు చేశారు. ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ప్రధాన రహదారులపై ఎక్కువసేపు వినాయక విగ్రహాలను ఊరేగింపు చేస్తే ట్రాఫిక్కు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.గంగవడికి గణనాథులను చేర్చారు. వినాయక చవితి పండుగ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకోవడంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణనాధులకు నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. గత పది రోజులుగా గ్రామ వీధులన్నీ వినాయక నవరాత్రులతో సందడితో నిండాయి. నిమజ్జనాలతో వీధుల్లో సందడి తగ్గింది.

# భద్రత కట్టుదిట్టం.!

**గణేష్ నిమజ్జనానికి పోలీసుల భారీ భద్రత ఏర్పాట్లు**

**పోలీస్ పహారాలో ప్రశాంతంగా ముగిసిన నిమజ్జన కార్యక్రమం**

**పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేపట్టారు. పోలీసు, విధ్యుత్ , మున్సిపల్ , ఆర్ !! బి, వైద్య, పంచాయితీ, ఫైర్ ,రెవెన్యూ, మత్స్యాశాఖ తదితర శాఖల అధికారుల ప్రణాళికాబద్ధంగా చేపట్టిన చర్యలతో వందలాది వినాయక విగ్రహాలు గంగమ్మ ఒడిని చేరాయి.శోభాయాత్ర ప్రారంభమైన అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్,నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య కల్వవొడ్డు మున్నేరు ఘాట్ ను సందర్శించారు.శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించి అడుగడుగునా యాత్ర సాగుతున్న తీరును సీనియర్ పోలీసు అధికారులు అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు లు ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ కిందిస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేసారు.ప్రతి గణేష్ మండపానికి పోలీసు శాఖ వరుస సంఖ్య కేటాయించగా అందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ అనుసరించి పోలీసులు సూచించిన ప్రకారం శోభాయాత్రలో విగ్రహాలు ముందుకు సాగాయి. శాంతి భద్రతల విఘాతం కలగకుండా ముందుగానే ప్రత్యేక నిఘా బృందాలను



ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సుమారు 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. సామన్య ప్రయాణికులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లేందుకు వీలుగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో పకడ్బందీగా చర్యలు చేపట్టారు. ప్రకాష్ నగర్ మున్నేరు వద్ద అడిషనల్ డీసీపీ లు కుమారస్వామి, విజయ్ బాబు బందోబస్త్ పర్యవేక్షి ంచారు. మున్నేరు కాలువొడ్డు,ప్రకాష్ నగర్, ఇతర నిమజ్జనం ఘాట్లను పోలీస్ కమిషనర్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల డ్రైవర్లను డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు సైతం నిర్వహించారు.

బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులు సిబ్బందితో అడిషనల్ డీసీపీ ప్రత్యేక సమావేశం.

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జనం, బందోబస్తుల్లో పోలీస్ విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని వాసవి ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ .. నిమజ్జనం సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు ఆస్కారం లేకుండా భక్తులు/సందర్శకులు క్షేమంగా తిరిగి వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్త్ నేపథ్యంలో సిబ్బందికి అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. విధ్యుత్ శాఖ, మున్సిపల్ , పంచాయతీ రాజ్ , మత్స్యశాఖ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు.

ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ట్రాఫిక్ నిర్వహణ వుండాలని అన్నారు. ఊరేగింపు, నిజమజ్జనాల సమయంలో మద్యం సేవించడం, సాధారణ జన జీవనానికి ఇబ్బంది కలిగించడం, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలుషితం చేసే విధంగా ప్రవర్తించడం వంటి చర్యలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, నిజ మజ్జనాల నిర్వహణపై మార్గదర్శకాలు పాటించాలని స్పష్టం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకూ తావు లేకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఏసీపీ సంబారాజు, సుశీల్ సింగ్, సిఐ కరుణాకర్ పాల్గొన్నారు.

## చిన్నారులు కష్టపడి చదివి జీవితంలో మంచి స్థానంలోకి రావాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

గుతామని తెలిపారు. దాతల సహకారంతో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ ను నడిపిస్తున్న నిర్వాహక అధ్యక్షులు నాగసేనారెడ్డిని ఆయన అభినందించారు. ఈ కేంద్రం ద్వారా 500 మందిని చదివించి అభివృద్ధి చేయడం, 43 మంది అమ్మాయిలకు పెళ్లిళ్ల చేయడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చైల్డ్ కేర్ సెంటర్ లోని పని చేస్తున్న వారిని ఆయన సన్మానించారు. చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగసేనారెడ్డి మాట్లాడుతూ 2005 సంవత్సరంలో ప్రారంభించిన చారుమతి చైల్డ్ కేర్ సెంట్రల్ ద్వారా ఇప్పటివరకు 500 మందికి చదువులు నేర్పించి వారిని పెద్దవారిని చేయడం జరిగిందని, అందులో చాలా మంది ఉద్యోగాలు చేస్తుండగా, మరి కొంతమంది వివిధ ప్రొఫెషన్లలో స్థిరపడ్డారని తెలిపారు. దాతలు, స్నేహితులు, ఇతరుల సహాయంతో ఈ కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. సిడబ్ల్యుసి చైర్మన్ కృష్ణ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు మాట్లాడారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంత రెడ్డి, ఎల్ఐసి పాలసీదారుల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కట్ల వెంకటరెడ్డి, సి డబ్ల్యు సి సభ్యులు వెంకన్న, డిపిసి సభ్యులు గణేష్, సిడిపిఒ నిర్మల, మేనేజర్ శ్రీలత, తదితరులున్నారు.

## గ్రామ పాలన అధికారులు పనిపై పూర్తి శ్రద్ధ వహించి విధులు నిర్వర్తించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**



పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరుగుతున్నదని, ఎలాంటి సిఫారసులకు పక్షపాతానికి ఇందులో తావు లేదని అన్నారు. గ్రామ పలనాధికారులుగా ఉత్తర్వులు అందుకున్న వారు సోమవారం నాటికి నూటికి నూరు శాతం విధుల్లో చేరాలని కోరారు. అభ్యర్థులందరి సమక్షంలోనే ఖాళీల జాబితా ప్రదర్శిస్తూ వారి ఐచ్ఛికాల మేరకు పోస్టింగులు కేటాయించడం జరుగుతున్నదని, అందువల్ల గ్రామ పాలన అధికారులు వారి ఐచ్ఛికం మేరకు తీసుకున్న పోస్టులలో చేరి శ్రద్ధ వహించి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వానికి రెవిన్యూ శాఖపై ప్రత్యేక శ్రద్ధ ఉందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వర్తించాల్సిన బాధ్యత గ్రామ పాలన అధికారులపై ఉందని అన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు మేస్త్రీల రేట్లను కట్టడి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**



పరిశీలించారు.గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి, ఇంకా ప్రారంభించనివి ఎన్ని ఉన్నాయని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు.ప్రారంభించడానికి కూడా డబ్బులు లేని వారు ఉంటే వారికి స్థానికంగా సమభావన సంఘాల్లో సభ్యులు ఉంటే వారికి రుణం మంజూరు చేయించి ఇల్లు కట్టుకునేందుకు సహకరించాలి అన్నారు. గ్రామంలో కట్టుకుంటున్న ఇందిరమ్మ ఇళ్లలను పరిశీలించారు. ఇటుక రేటు, మేస్త్రీ రేటు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మేస్త్రీ కి ఎక్కువ రేటు తీసుకుంటున్నారని, ఇటుక , ఇసుక కూడా రేటు ఎక్కువ తీసుకుంటున్నారని కలెక్టర్ కు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తెలుపగా, మేస్త్రి లను రేట్లు వెంటనే కట్టడి చేయాలని ఎంపిడిఓ, తహాసిల్దార్ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# చైన్ దొంగల ముఠా అరెస్ట్

### 3 తులాల బంగారు గొలుసు, ఒక బైకు, రెండు ఫోన్లు స్వాధీనం

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6:** చైన్ దొంగల ముఠాను అరెస్టు చేసిన సంఘటన హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు శనివారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో నీ వివరాలు ఇలా ఉన్నాయి. ఆగస్టు 27వ తేదీ సాయంత్రం సమయంలో అనుముల మండలం శ్రీనాథపురం స్టేజి వద్ద నడుచు కుంటూ వెళ్తున్న మహిళ మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడును ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పల్సర్ బైక్ పై వచ్చి బలవంతంగా లాక్కొని పరారయ్యారు. ఈ సంఘటనలో దర్యాప్తు క్రమంలో శనివారం హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై సాయి ప్రశాంత ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామ శివారులోని బాలాజీ రైస్ మిల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారు దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకోవడంతో నిందితులైన పెద్దవూర మండలం చిలకుర్తి గ్రామానికి చెందిన కల్లూరి బ్రహ్మారెడ్డి, మూల మాధవరెడ్డిల వద్ద నుండి దొరికిన మూడు తులాల బంగారు పుస్తెలతాడు, ఒక పల్సర్ బైక్, రెండు ఫోన్లను స్వాధీనం చేసుకొని నిడమనూరు కోర్టుకు రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేసు చేదించడంలో హాలియా సీఐ సతీష్ రెడ్డి పర్యవేక్షణలో హాలియా ఎస్సై సాయి ప్రశాంత్, నిడమనూరు ఎస్సై సురేష్ లను అదేవిధంగా సిబ్బంది సురేష్, హరి ప్రసాద్, వెంకటేశ్వర్లు, రమేష్ గౌడ్, ఆఫీజ్, శివరాజు, రైటర్ కృష్ణ, మునిలను ఈ సందర్భంగా తక్కువ సమయంలో కేసును చేదించినందుకు అభినందించారు.

# బస్సు ఢీకొని ఒకరు మృతి..

### ముగ్గురికి తీవ్ర గాయాలు



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ ౦6, ప్రభాతవార్త :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి శివారులో శనివారం ఉదయం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓవ్యక్తి మృతి చెందగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఏపీ37టీకే3775 నంబరు గల టాటా మినీ గూడ్స్ వాహనంలో డ్రైవర్ నార్ల ఫణికుమార్ తోపాటు నార్ల భానుప్రసాద్, రమేష్ బాబు, లక్షి ్మ ప్రయాణిస్తున్నారు. ఈక్రమంలో మండలంలోని గుండ్రాంపల్లి శివారులో ఓలారీ సాంకేతిక లోపంతో రోడ్డుపైనే నిలిచిపోయింది. గమనించిన మినీ గూడ్స్ వాహనం డ్రైవర్ ఆకస్మికంగా బ్రేక్ వేశాడు. ఈసమయంలోనే వెనక నుంచి వస్తున్న ఏపీ39 జెడ్ 0614 ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఆవాహనాన్ని తప్పించుకోగా, దాని వెనకనే వేగంగా వస్తున్న కావేరి ట్రావెల్స్‌కి చెందిన ఏపీ16టీబీ0222 బస్సు మినీ గూడ్స్ వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో మినీ గూడ్స్ వాహనంలోని నలుగురికీ గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, వైద్యులు డ్రైవర్ నార్ల భానుప్రసాద్ (50) అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు. మృతుడు, క్షతగాత్రులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా పెద్దదేవి మండలంలోని గంగన్నగూడెంకు చెందినవారని తెలిపారు.

# సాగర్ బీసీ స్కూల్ ని పరిశీలించిన గురుకుల విద్యాలయ సంస్థ జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్ లాల్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 6*



నాగార్జునసాగర్ లోని బీసీ గురుకుల విద్యాలయాన్ని ఆకస్మికంగా శనివారం పరిశీలించారు అనంతరం వసతి గృహం విద్యార్థుల యొక్క తరగతి గదులను పరిశీలించారు అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యను అందించటం కోసం ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలని అప్పుడే పాఠశాలకి ఉపాధ్యాయులకి తల్లిదండ్రులకు గౌరవం పెరుగుతుందన్నారు విద్యార్థులు తమకు తెలువని విషయాలను తెలుసుకోవడం కోసం ఉపాధ్యాయులు 24 గంటలు అందుబాటులో ఉంటున్నారని వారి ద్వారా తమ తెలియని విషయాలను తెలుసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవికుమార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాధవి లత ఏటిపి సంతోష్ సరిత ఇతర ఉపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం స్థల సేకరణ

*నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్6*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం స్థల సేకరణ కోసం కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశానుసారం ప్రకారం నిడమనూర్ మండల తహసిల్దార్ జంగాల కృష్ణయ్య మండలం లోని ఊట్కూరు గ్రామంలోని 358,361 సర్వే నెంబర్లలో గల భూమి నీ పరిశీలించారు. నూతన ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలం కోసం తమ భూమిని రైతులు స్వచ్ఛందంగా ఇచ్చేందుకు ముందుకు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, అర్వ స్వాతి, సతీష్ శంకర్ నర్సింగ్ సైదులు, నర్సింగ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గణేష్ శోభ యాత్ర

*చింతపల్లి సెప్టెంబర్ 6 ప్రభాత వార్త :*



మండలం లో గణేష్ శోభాయాత్రను శనివారం ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథునికి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో శోభ యాత్ర కొనసాగింది. నిమజ్జన . గణనాథుని డప్పు వాయిద్యాల మధ్య కోలాటం మధ్య అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల గుండా తిప్పుతూ నిమజ్జన వేడుకలు సాగాయి. మండల కేంద్రంలోని బీసీ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం వద్ద పెద్ద లడ్డూ వేలం పాట శనివారం పోటాపోటీగా జరిగింది. గణేశ్ పెద్ద లడ్డూను గ్రామానికి చెందిన చిట్టిమల్ల రమ ప్రశాంత్ రూ.1.30 లక్షలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమం లో బీసీ కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# యువతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

**నల్గొండ రూరల్ సెప్టెంబర్ ౦6, ప్రభాత వార్త:** నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామంలోని ఒకటవ వార్డులో యువతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతి యువకులు మహిళలు పెద్ద ఎత్తున హాజరై లంబోదరుడిని కోలాట భజనల నృత్యాలతో డప్పు వాయిద్యాల కోలాటంతో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సకల విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరుడు మా గ్రామ ప్రజలను, పాడిపంటలను, ఆయురారోగ్యాలను చల్లగా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరుపెల్లి నాగేష్, రాములు, వెంకన్న, నర్సింగు కిరణ్, హరిబాబు, కృష్ణ, వేరేపల్లి చిరంజీవి, మాద ఉమాశంకర్, పాలకూరి సైదులు, జానకి రాములు, పంతంగి శీను, వీరస్వామి తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## జీవితంపై విరక్తితో మహిళా ఆత్మహత్య

*కట్టంగూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త,*

జీవితంపై విరక్తితో మహిళా ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలం కేంద్రంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రవీందర్ అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పెద్ది లక్షి ్మ(40) కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. భర్త పని చేయకపోవడం, ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపంతో శుక్రవారం ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు మృతుని తల్లి పోలగోని జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. కాగా మృతురాలికి భర్త సైదులుతో పాటు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు మత్స్యకారుడి మృతి

డిండి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త




డిండి ప్రాజెక్టులో పడి ప్రమాదవశాత్తు మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన డిండిలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి డిండి ఎస్ఐ సి.హెచ్. బాలకృష్ణ అందించిన వివరాల ప్రకారం డిండి ప్రాజెక్టులోకి చేపల వేటకు శనివారం రోజున మధ్యాహ్నం సమయంలో మేకల మల్లయ్య(48) చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు డిండి ప్రాజెక్టులో పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మృతునికి భార్య నలుగురు పిల్లలు చేపల వేటకు వెళ్లి వచ్చిన సంపాదనతోనే కుటుంబం జీవనోపాధి ప్రమాదవ శాత్తు వల చుట్టుకోవడంతో అక్కడికక్కడే చనిపోయాడు. అదే సమయంలో వేటకు వెళ్లిన ఒక వ్యక్తి గమనించి అందరికీ చెప్పడం తో నిండు చెరువులో లోతుకు వెళ్లి చనిపోయిన వ్యక్తిని ఒడ్డుకు చేర్చారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య సుల్తానా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిహెచ్ బాలకృష్ణ తెలిపారు. మృతుడు మల్లయ్య చేపల వేట ద్వారా వచ్చిన ఆదాయంతోనే కుటుంబం గడిచేది. నిరుపేద కుటుంబానికి చెందిన మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మిర్యాలగూడలో భారీ చోరీ.....

### హోటల్ గది లాకర్ నుంచి రూ.60 లక్షల నగదు మాయం..

### ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు



**మిర్యాలగూడ. సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** మిర్యాలగూడ పట్టణం లో నిత్యం రద్దీగా ఉండే హనుమాన్ పేటలోని వైష్ణవి హోటల్లో దొంగతనం జరిగిన విషయం శనివారం వెలుగులోకి వచ్చింది. బాధితులు, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.... మిర్యాలగూడ పట్టణం లోని శాంతినగర్ కాలనీ కి చెందిన రావిరాల రవి కుమార్ అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాలనుండి వైష్ణవి హోటల్ ని లీజ్ కి తీసుకొని నిర్వహిస్తున్నడు. హోటల్ మొదటి అంతస్తులోని ఓ గదిని ఆఫీస్ రూమ్ గా వినియోగిస్తు శుక్రవారం రాత్రి అందులోని లాకర్ లో రూ. 60లక్షలకు పైగా నగదు ఉంచి ఇంటికి వెళ్ళాడు. శనివారం పొద్దునే వచ్చి చూడగా గది తలుపులు తెరిచి ఉండడం తో పాటు లాకర్ తాళాలు తెరిచి ఉన్నాయి. అందులో దాచి ఉంచిన నగదు లేక పోవడంతో వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటన స్థలాన్ని మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, సీఐ లు నాగభూషణ రావు, సోమనర్సయ్య, పీ ఎన్ డీ ప్రసాద్ లు పరిశీలించి దొంగతనం జరిగిన తీరు తెలుసు కున్నారు. గదిని క్లూస్ టీం బృందం తో పాటు డాగ్ స్క్వాడ్ సిబ్బంది పరిశీలించి ఆధారాలు సేకరించినట్లు డీఎస్పీ తెలిపారు. రాత్రి 2గంటల తర్వాత దొంగతనం జరిగినట్లు భావిస్తున్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ముసాయిదా జాబితాలు విడుదల

నడిగూడెం, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండవ సాధారణ ఎంపీటీసీ, జడ్పీటీసి స్థానాల వారీగా ఓటర్ల ముసాయిదా జాబితా, పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాలను శనివారము మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు విడుదల చేశారు. గ్రామపంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఉంచారు. బృందావనపురం, కరివిరాల, కాగిత రామచంద్రపురం, నడిగూడెం, రామాపురం, వల్లపురం, సిరిపురం, రత్నవరం ఎంపీటీసీల వారీగా జాబితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్, ఎంపీ ఓ విజయ కుమారి, సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణపయ్య కు నిమజ్జనాలు

మునగాల, సెప్టెంబర్ 6 ,(ప్రభాతవార్త):



మండల వ్యాప్తంగా శనివారం గణపతి విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న గణపతి విగ్రహాలను ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు, బ్యాండ్ మేళం ఊరేగింపుల ఆటపాటలతో కోలాటపు నృత్యాలతో, మిరిమిట్లు గొలిపే బాణ సంచా కాలుస్తూ, దారి అంతా పూలు వల్లుతూ, అంగరంగ వైభవంగా వీడ్కోలు పలికారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని చేశారు. ఆదివారం గ్రహణం ఉండటంతో నిమజ్జనం వేడుకలు శనివారం పూర్తయిలో జరిగినట్లు తెలుస్తుంది. మండల కేంద్రంలోని వివిధ వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు పెద్ద ఎత్తున ప్రధాన వీధిల గుండా ఊరేగింపుగాకు బయలుదేరగా ప్రధాన రహదారి సందడిగా ఏర్పడింది. చిన్న పెద్ద తేడా లేకుండా చిందులు వేస్తూ వైభవంగా వినాయకుడి విగ్రహాలు నిమజ్జనానికి వెళ్తుండటంతో వెళ్లిరా గణపయ్య అంటూ విఘ్నేశ్వరుడికి ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున హారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి ఘనమైన వీడుకోలు పలికారు. కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విచిత్ర వేషధారణలు పలువురు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## వినాయకుని లడ్డూని కైవసం చేసుకున్న మాజీ ఉపసర్పంచ్

తుర్కపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని ట్యాంకునగర్ విఘ్నేశ్వరుని వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూని 51 వేల రూపాయలకు మాజీ ఉపసర్పంచ్ పలుగుల మధు వేలం పాటలో కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 రోజులు భక్తిశ్రద్ధలతో పూజించిన వినాయకుని లడ్డూని తీసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు అప్పల గోపాల శర్మ, ట్యాంకు నగర్ విఘ్నేశ్వరుని యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి జర్నలిస్ట్


కోదాడ, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారధిగా పనిచేస్తారని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఒరుగంటి విజయలక్ష్మిలు పేర్కొన్నారు. శనివారం జర్నలిస్టుడే ను పురస్కరించుకొని స్థానిక కేవస్ అపార్ట్మెంట్లో స్థానిక జర్నలిస్టులకు సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారాలను చూపడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదన్నారు పేద ప్రజల సమస్యలను, వివిధ రంగాల వారు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులకు, వ్యవస్థలకు తెలియజేయడంలో జర్నలిస్టుల పాత్ర ప్రధానమైనది అన్నారు. జర్నలిస్టులను గౌరవించుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షురాలు ఇమ్మడి సంధ్య, భార్గవి, నాగలక్ష్మి, మోనిక, విజయలక్ష్మి, తాయారు, మాధవి, అనురాధ, వంగవీటి గురునాథం వంగవీటి శరత్చంద్ర ,భరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్

నడిగూడెం, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):



మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి నరసయ్య కరెంట్ షాక్ తో మృతి చెందడంతో ప్రభుత్వము మృతుని కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం గ్రామంలో జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. మృతుని భార్యకు ప్రభుత్వ ఉద్యోగము ఇవ్వాలన్నారు. అదేవిధంగా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి సుధీర్ తిరుపతమ్మ సంతాపసభలో పాల్గొని మాట్లాడారు. నరసయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి, రామిని విజయవర్ధన్ రెడ్డి, పసుపులేటి వినయ్ వర్ధన్, రవి, ఉపేందర్, విజయ్, శ్రీకాంత్, నాగరాజు, సుభాని, సిఐటియు నాయకులు రాంబాబు, సోమయ్య గౌడ్, రాధాకృష్ణ, విజయ్ కుమార్, బాలాజీ నాయక్ , ఉపేందర్, కమలాకర్, వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి రైతు మృతి

మునగాల సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):



పురుగు మందు తాగి రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని జగన్నాథపురం లో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన మద్దనాల లింగయ్య (45) ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుమందులు సేవించి అపస్మారక స్థితికి గురయ్యారు. ఇచ్చిన నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మందు తాగినట్లు గ్రామస్తులు తెలిపారు.




## ఏఎన్ఎంలకు పని భారాన్ని తగ్గించాలని డాక్టర్ కి వినతి

మునగాల సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):



వైద్యఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం లకు పని భారాన్ని తగ్గించాలని ఎన్సీడీ ఆన్లైన్ సేవలను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు 8వ తారీఖున కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు పర్మిషన్ కావాలని డాక్టర్ వినయ్కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించేందుకు తాము కష్టపడుతున్నప్పటికీ ప్రభుత్వం ఆన్లైన్ సేవలతో పని ఒత్తిడి చేస్తుందని దీనివల్ల మానసిక ఇబ్బందికి గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 8వ తారీఖున కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఎన్ఎంలుఎం నరసమ్మ , ఏ సుచరిత, ఎం లలిత, కే పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 32 వేలకు లడ్డూ వేలం పాట

నడిగూడెం, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):



నడిగూడెం మండల కేంద్రంలో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో తోట బజారులో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వినాయకుని లడ్డు వేలం పాటలో నడిగూడెం గ్రామానికి చెందిన బండి పవన్ గ్రామంలో ఎన్నడూ లేని లేని విధంగా అత్యధిక ధర 32 వేల రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం

నడిగూడెం, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాలలో గణేష్ శోభాయాత్ర అత్యంత ఘనంగా భక్త శ్రద్ధలతో నిర్వహించారు. నడిగూడెం, బృందావనపురం, రామాపురం, సిరిపురం, చాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం, కాగిత రామచంద్రపురం తదితర గ్రామాలలో వినాయక విగ్రహాలను ట్రాక్టర్ల పై ఏర్పాటుచేసి గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. నవరాత్రులను అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక విగ్రహాలను గ్రామ విధుల్లో ఊరేగింపు నిర్వహించి ఆ తర్వాత నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి ముందు ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యల్లో పాల్గొ ని భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. అనంతరం సాగర్ ఎడమ కాలువ, చెరువులు, రిజర్వాయర్ల లో నిమజ్జనం చేశారు.

# సిఐటియు జిల్లా 4 వ మహాసభలను జయప్రదం చేయాలి



హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త :

అక్టోబర్ మొదటి వారంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సిఐటియు 4వ మహా సభలను జయప్రదం చేయాలని సిఐటి యు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించిన సిఐటియు ఆఫీసు బేర ర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల పై ఉద్యమాలకు కార్మికుల సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. గత 50 సవంత్సరాలుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట పట్టణం లో అసం గటిత రంగ కార్మికుల ను ఐక్యం చేసి అనేక హక్కులను ఉద్యమా ల ద్వారా సాధించుకున్న చరిత్ర సీఐటీయూ కు ఉన్నదని తెలిపా రు. రానున్న రోజుల్లో జిల్లాలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తె చ్చిన లేబర్ కోడ్ లకు వ్యతిరేకం గా, అన్నీ రంగాల కార్మికులను ఐక్యం చేసి పోరాడుతామని అన్నారు. సి ఐ టి యు జిల్లా మహా సభల జయప్రదం చేయ డం కొరకు సెప్టెంబర్ 9 వ తేదీన సీఐటీ యూ కార్యాలయం ఎం వి ఎన్ భవన్ లో ఉదయం 10 గం టలకు ఆహ్వాన సంఘం సమా వేశం నిర్వహిస్తున్నామని ఈ స మావేశానికి ఉమ్మడి జిల్లా సీఐ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా రెడ్డి హాజరవుతున్నారని ఈ స మావేశానికి సీఐటీయూ అను బంధ అన్నీ రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావే శంలో సీఐటీయూ జిల్లా అద్య క్షుడు ఎం రాంబాబు, జిల్లా సహా య కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, సోమపంగు రాధా క్రిష్ణ, బాలాజీ నాయక్, రేణుక, ఉపేందర్ పాల్గొ న్నారు

# ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల



మేళ్లచెరువు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, మేళ్లచెరువు గ్రామపంచాయితీ కార్యాలయంలో, వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూ రు, హేమ్లతండా, జగ్గుతండా, కప్పలకుంటతండా, దుబ్బతండా, కందిబండ, నల్లబండగూడెం, మంగలికుంటతండా, రేవూరు, రామాపురం, యతిరాజపు రంతండా, రామాంజనేయతండా గ్రామ పంచాయితీల కార్యాలయాలలో శనివారం ఎంపిటిసిల, జడ్పీటీసీల సాధారణ ఎన్నికల కార్యక్రమాలలో భాగంగా ఓటర్ల ముసాయిదా జాబితాలను, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలను విడుదల చేసి బహిరంగ ప్రచురణ చేశారు. మండల ప్రజలు ఓటర్ల జాబి తాలను పరిశీలించుకొని అభ్యంతరాలు ఉన్నచో 8వ తేదిలోపులో స్థానిక గ్రామ పంచాయితీల కార్యదర్శులకు లిఖితపూర్వకమైన దరఖాస్తులను అందజేయాలని అధికారులు కోరారు. తదుపరి 10వ తేదిన తుది జాబితాలను బహిరంగ ప్రచురణ చేస్తామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమాలలో ఎం పిడివో ఖాజా అజ్గర్ అలీ, ఎంపివో కుడుముల జగదీష్‌కుమార్, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు, షేక్ రషీద్, బండి రామకృష్ణ, బాణోతు సునిత, కాంపాటి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్యాంకుమార్, గోరుగంటి దీప్తి, చక్కెర రా జశేఖర్‌రెడ్డి, మహ్మద్ అబ్దుల్ సుభానీ, గోపుశెట్టి చంద్రకళ, షేక్ ఇమ్రాన్ అతీఫ్, షేక్ అబ్దుల్ రహమాన్, చక్రవర్తి, ఈశ్వరమ్మ, అన్ని గ్రామపంచాయితీల కార్య దర్శులు, సిబ్బంది, మండలపరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ వే బిల్లులతో ఇసుక అక్రమ రవాణా : కేసు నమోదు

## లారీ,కారు సీజ్,ఇద్దరి అరెస్ట్



హుజూర్‌నగర్ క్రైమ్, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:

నకిలీ వే బిల్లులతో ఇసుక అక్రమరవాణా చేస్తున్న వ్యక్తిని హుజూర్‌నగర్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 5 న మండలంలోని వేపలసింగారం లో లారీ నుండి ఇసుక డంపు చేస్తుండగా స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో సిఐ చరమందరాజు సిబ్బంది తో వెళ్ళి లారీ ని సీజ్ చేశారు. అక్రమ ఇసుక రవాణా పై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఏపీ లోని జగ్గయ్యపేట కు చెందిన లంకెల శ్రీనివాస్ రెడ్డి అనే భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా మణుగూరు నుంచి ఇసుక రవాణా చేస్తున్నట్లు మైనింగ్ ,ఫారెస్ట్ శాఖలకు సంబంధించిన నకిలీస్టాంపులు తయారు చేయించి వాటితో ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆ నకిలీ వే బిల్లులతో ఏపి లోని ఐతవరం నుండి హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామానికి లారీ ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని పేర్కొన్నారు. నిందితుడి నుండి నకిలీ రబ్బరు స్టాంపులు, నకిలీ పత్రాలను స్వాధీనం చేసుకొని, ఇసుకరవాణా చేస్తున్న లారీ, ఒక కారును సీజ్ చేసి ,లారీ యజమాని లంకెల శ్రీనివాస్ రెడ్డి, డ్రైవర్ రాంబాబు లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై మోహన్‌బాబు తెలిపారు.

## లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న సంతోష్‌యాదవ్

మర్రిగూడ,6సెప్టెంబర్,ప్రభాతవార్త:



మండలంలోని యరగండ్ల పల్లి గ్రామంలో యువచైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని వద్ద శనివారం లడ్డూవేలంపాటను నిర్వహించారు. బిఆర్ఎస్ యువజన నాయకుడు, సామాజికవేత్త వల్లంల సంతోష్‌యాదవ్ వేలంపాటలో పాల్గొని లడ్డూను రూ. 1,45,500లకు కైవసం చేసుకున్నారు. అదేవిదంగాస్వామివారి కలశాన్నికూడా దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్‌యాదవ్ మాట్లాడుతూ ఆదిదేవుడైన వినాయకుడి ఆశీర్వాదం గ్రామస్తులందరిపైన ఉండాలని, ఎలాంటి విఘ్నాన్నైనా తొలగించాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. తిమ్మిదిరోజులపాటు ఉత్సవకమిటీ సభ్యులు స్వామివారి నవరాత్రిఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయని మన్నారు. పండుగలు, ఉత్సవాలు గ్రామస్తులమధ్య ఐకమత్యాన్ని, ఉత్సాహాన్ని పెంచుతాయని అన్నారు. గణనాథుడి శోభయాత్రనుకూడా ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలకు తన సహకారం ఎప్పటికీ ఉంటుందని వెల్లడించారు.

## 8న ఓటర్ జాబితా పై అభ్యంతరాలు స్వీకరణ

హుజూర్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ 2025 సంవత్సరానికి సంబంధించి హుజూర్‌నగర్ మండలంలో ఎంపీటీసీ 07 స్థానాలకు, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకై డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను, ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాను విడుదల చేసినట్లు ఎంపీడీవో లావణ్య శనివారం ప్రకటనలో తెలిపారు. మండలములోని గ్రామపంచాయతీలో ఓటర్ లిస్టు ,పోలింగ్‌స్టేషన్ ల జాబితాను విడుదల చేసినట్లు తెలిపారు. ఓటర్ జాబితా, ముసాయిదా పోలింగ్ స్టేషన్ల పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 8 న మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే సమావేశంలో గుర్తింపు పొందిన అన్నీ రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గణపతి లడ్డూను దక్కించుకున్న శ్రీనివాసరెడ్డి

తల్లాడ, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తల్లాడలోని గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలంలో తల్లాడ విడిసి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి దక్కించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం నిర్వహించగా పోటీపడి రూ. 6600లకు వేలం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువులో లడ్డు దక్కించుకున్న అనిల్‌కుమార్

మేళ్లచెరువు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



స్థానిక శ్రీవాసవిభవన్‌లో శనివారం శ్రీగణపతి స్వామివారి నవరాత్రుల ఉత్సవముల ముగింపు కార్యక్రమంలో భాగంగా జరిగిన లడ్డుపాటలో రూ.39 వే ల 116లకు తవ్వ అనిల్‌కుమార్ దంపతులు దక్కించుకున్నారు. స్వామివారి ధోతి రూ.10 వేల 516లకు వంకాయల గురునాథం దంపతులు దక్కించుకు న్నారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి పట్టుచీరెను రూ.7వేల 616లకు కలిదిండి జగన్‌మోహన్‌రావు దంపతులు దక్కించుకున్నారు. కానుకలహు ండీ పాటలను రూ.9 వేల 300లకు తూములూరి నర్సింహారావు దంపతులు దక్కించుకున్నారు. గురుపూజోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయు రాలు ఒరుగంటి వాసవి, దామెర విజయలక్ష్మిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో స్థానిక ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా గణపతిస్వామివారి గ్రామోత్సవం



మేళ్లచెరువు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం గణపతిస్వామివారి నవరాత్రుల ముగింపు ఉత్సవ కార్యక్రమాలు, నిమజ్జన ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా మేళతాళములతో, భజన కోలాటములతో ఊరేగింపులు అంగరంగ వైభవంగా జరిగాయి. ముగింపు కార్యక్రమాలలో భాగంగా స్వామివారికి పాలాభిషేకములు, మంగళ హారతులు శాస్రోక్తంగా నిర్వహించారు. శనివారం సందర్భంగా శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాలలో, రామాలయాలలో శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమమైన విద్య

### ఎక్సైజ్ శాఖ జాయింట్ కమిషనర్ సోమిరెడ్డి

హుజూర్‌నగర్ రూరల్ ,సెప్టెంబర్6,ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమమైన విద్య అందుతుందని , చదువు మాత్రమే సమాజ అభివృద్ధి కి తోడ్పడుతుందని ఎక్సైజ్‌శాఖ జాయింట్ కమిషనర్ సోమిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ మండలంలోని కరక్కాయల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీదేవి ఫౌండేషన్ దశమ వార్షికోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ ఉత్తమమైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యాలను ఏర్పరచుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు సామాజిక బాధ్యత కలిగి ఉండటంతో పాటు పిల్లలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్థానిక ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో పాటు పలువురు రిటైర్డ్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎంఈఓ సైదా నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బూరుగడ్డ సహకార సంఘం చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, దేవదానం, అంకతి అప్పయ్య, పారుపల్లి చంద్రశేఖర్, కెవిఎన్ మూర్తి, ధర్మోరి వెంకటేశ్వర్లు, ఎంఎస్ఎన్ రాజు, గోపతి గోపయ్య, చంద్రయ్య, ఎల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకంతో ఆర్థిక సహాయం: కలెక్టర్ ఇలా త్రిపాఠి

చండూరు,6సెప్టెంబర్,(ప్రభాతవార్త): కుటుంబ పెద్ద చనిపోయిన పరిస్థితుల్లో కుటుంబానికి సహకారంగా జాతీయ కుటుంబ ప్రయోజన పథకంకింద ఒకేసారి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ పథకానికి అర్హులైనవారిని దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. శనివారం చండూరు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ 59 సంవత్సరాలలోపు వయసుఉన్న కుటుంబ పెద్ద



ఏదైనా కారణంచేత మరణించి ఉంటే జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి కుటుంబంవారు అర్హులని, ఈ పథకంకింద అవసరమైన ధ్రువపత్రాలు జతచేస్తూ దరఖాస్తు చేసుకుంటే వారంరోజుల్లో వారి కుటుంబసభ్యుల అకౌంట్‌లో 20వేల రూపాయలు జమచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు కలెక్టర్ చండూరు మున్సిపాలిటీలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులను పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో దరఖాస్తుల స్వీకరణ వేగవంతంచేయాలని, పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువమంది దరఖాస్తు చేసుకునేలా చూడాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కలెక్టర్ పరిశీలించారు. చండూరు డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లనిర్మాణం వేగవంతం చేయాలని అన్నారు. అనంతరం ఆమె కెజిబివిని ఆకస్మికంగా తనిఖీచేసి, వరిశరాలు, కిచెన్, స్టోర్‌రూం, వాష్



ఏరియాను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి, వారితోకలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్‌వెంట ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం, ఎంపిడివో యాదగిరి, తదితరులు ఉన్నారు.

## ప్రజలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి:రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ,6సెప్టెంబర్,(ప్రభాతవార్త): ప్రజలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా కంటి విషయంలో ఎక్కువ జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మర్రిగూడ మండలం కుదాభక్షుపల్లి గ్రామంలో స్వర్గీయ పాశం ధర్మారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పాశం కిరణ్ కుమార్‌రెడ్డి శనివారం శంకర నేత్రాలయ హైద్రాబాద్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటిపొర వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. కంటిపొర సమస్య ఉన్నవారికి వెంటనే మొబైల్ ఆపరేషన్ థియేటర్‌లో అక్కడే ఆపరేషన్ చేసేవిధంగా ఏర్పాటు చేసిన మొబైల్ ఆపరేషన్ థియేటర్‌కూడా ప్రారంభించారు. ఈ శిబిరంలో 150మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్ అవసరమైనవారికి వెంటనే అక్కడే మొబైల్ ఆపరేషన్ థియేటర్‌లో ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. 12లక్ష రూపాయల సొంత ఖర్చులతో



ఈ కార్యక్రమాన్ని కిరణ్‌కుమార్‌రెడ్డి నిర్వహించినట్లు వెల్లడించారు ఈనెల 12వ తేదీవరకు నిర్వహించడం జరుగుతుందని, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకర వర్గం ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతమని, ఇక్కడ ప్రజలు ఆరోగ్యవిష యంలో జాగ్రత్తవహించాలని, కంటి ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తనకు రాజకీయాలకంటే సామాజిక కార్యక్రమాలు చేసేదాంట్లోనే ఎక్కువ సమయం కేటాయిస్తానని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 18రెసిడెన్సియల్ పాఠశాలల్లో మౌలిక సదుపా యాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రభుత్వంనుండి వచ్చే నిధులను వాడుకుంటూనే



తనతోపాటు దాతల సహాయంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో 10మంది వరకు ధనవంతులు ఉంటారని, ఆ పదిమంది బయటికి వచ్చి గ్రామాభివృద్ధిలో తోడ్పాటుఅందిస్తే పేదరికంఅనేదే ఉండదని, గ్రామాలన్ని అభివృద్ధి చెందుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి, రామ్‌రెడ్డి, జిల్లా చైర్మన్ కుంభంశ్రీనివాస్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, రాందాస్ శ్రీనివాసులు, వందుల పాండుగౌడ్, వహీద్, వెన్నమనేని రవీందర్‌రావు, వెంకట్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, బాలయ్య, మేదరి యాదయ్య, మెండు దీపికారెడ్డి, నక్క శ్రీనివాస్, రావుల రాములు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## లంబోదర అసోసియేషన్ గణనాథుడి నిమర్జనం



యాదగిరిగుట్ట సెప్టెంబర్ 06 (ప్రభాత వార్త)

పట్టణంలోని లంబోదర యూత్ గణనాథుడి నిమర్జన వేడుకల్లో యాదగిరిగుట్ట మాజీ కౌన్సిల్లర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండ్లపల్లి భరత్ గౌడ్, మాట్లాడుతూ లంబోదర యూత్ కమిటీకి ప్రతి కార్యక్రమానికి ఎల్లవేళలా ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గుండు నర్సింహా గౌడ్, యూత్ సభ్యులు, ఎలిగేటి దీపక్, చంద్రగిరి, రాంచందర్, ఐలయ్య, కుతాడి అ ఖిల్, శంకర్, పాషా, తదితరులు పాల్గొన్నారు....

## స్నేహితుల మధ్య విభేదాలు తెచ్చిన ఆర్థిక లావాదేవీలు

## మోసపోయానని ఆత్మహత్య

కారేపల్లి : సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

రియల్ ఎస్టేట్, కాంట్రాక్ట్ పనులు కలిసి నిర్వహించిన స్నేహితుల మధ్య ఆర్థిక లావాదేవీల విషయమే మధ్య విభేదాలు నెలకొన్నాయి. దీంతో మనస్థాపం చెందిన గడిపర్తి శ్రీనివాస్(53) అనే వ్యక్తి పురుగుమందు త్రాగి



ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇల్లందు, సింగరేణి మండలాలలో సంచలనం సృష్టించింది. దీనికి సంబంధించి మృతి భార్య గడిపర్తి రమ పిర్యాదు ప్రకారం.. సింగరేణి మండలం మొట్లగూడెంకు చెందిన గడిపర్తి శ్రీనివాస్ రియల్ ఎస్టేట్, కాంట్రాక్ట్ పనులు నిర్వహిస్తున్నారు. ఇల్లందు కు చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కు మధ్య రియల్ ఎస్టేట్, వ్యక్తిగత ఆర్థిక లావాదేవీలు ఉన్నాయి. కొంత కాలంగా ఇద్దరి మధ్య ఆర్థిక లావాదేవీల విషయమే వివాదం నడుస్తుంది తనకు సంబంధించి. రూ.1.50 కోట్లు రావాలని గడిపర్తి శ్రీనివాసరావు తెల్పుతుండటో ఈ విషయమై శుక్రవారం ఖమ్మంలో బంధువుల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. ఆర్థికంగా మోసానికి గురయ్యారని పంచాయతీ లో దమ్మాలపాటి ప్రసాద్ అనే వ్యక్తి వ్యక్తిగతం దూషించటంతో మనస్థాపంతో శ్రీనివాసరావు స్వంత గ్రామంలో మొట్లగూడెంలోని తన చేను వద్దకు కారులో చేరుకొని పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనికి సంబంధించి భార్య గడిపర్తి రమ ఇచ్చిన పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## నియోజకవర్గంలో విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతా..ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ,6సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యావ్యవస్థ కుంటుపడకుండా ర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం మెస్‌చార్జీలు పెంచినాకూడా భోజనంలో నాణ్యత పెరగడంలేదన్నారు. శనివారం ఆయన మర్రిగూడ మండల కేంద్రంలోని మోడల్‌పాఠశాల జూనియర్ కళాశాల హాస్టల్‌ను తనిఖీ చేశారు. వండిన ఆహారం, రోజువారి మెనూను పరిశీలించారు. ప్రతి రెసిడెన్సియల్ పాఠశాల అభివృద్ధికి స్థానిక నాయకులతో కమిటీలను వేశారు. 1కోటి 25లక్షల సొంత ఖర్చుతో కస్తూరిబా పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతిగదులు, బాత్రూమ్స్, టాయిలెట్ రూమ్స్‌ను పరిశీలించారు. ఆట స్థలం కాంపౌండ్‌వాల్, మురుగునీటి ట్యాంకు నిర్మాణాలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కస్తూరిబా బాలికల పాఠశాల కాంపౌండ్‌వాల్‌లోపల ఉన్న విద్యుత్‌తీగలను వెంటనే తొలగించాలని ట్రాన్స్‌కో ఏఈ సందీప్‌ను ఫోన్‌లో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేవెంట డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డితోపాటు మండల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

చండూరు రూరల్,6సెప్టెంబర్,(ప్రభాతవార్త):



సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఎంపి యుపిఎస్ కొండా పురం పాఠశాల ఉపాధ్యాయుడు అక్కినపల్లి భద్రయ్యను శనివారం పలువురు సన్మానించి, అభినంద నలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.భగవంతురెడ్డి, జె.పావని, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.ముఖేష్, వెంకటేశ్వర్లు, గ్రామకార్యదర్శి పాండురంగ, గ్రామ వివో ఎస్.శశికళ, అంగన్వాడీ టీచర్స్ అవ్వాలి నాగమణి, ఏఎన్ఎం మంజుల, ఆశా వర్కర్ చెరుపల్లి మాధవిలతోపాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేబిస్ వ్యాధి నిర్మూల కార్యక్రమం

చండూరు,6సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మున్సిపాలిటీలోగల ప్రాథమికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో రేబిస్‌వ్యాధి నిర్మూలన కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాలమేరకు 100 రోజులు కార్యాచరణప్రణాళికలో శనివారం పశుసంవర్థక శాఖ వీధికుక్కల నియంత్రణపై అవగాహన, సామూహిక రేబిస్ వ్యాధినిరో ధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో వి.శ్రీదేవి, మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం, ఎంపిడివో బి.యాదగిరి, స్పెషల్ ఆఫీసర్ నాగమల్లేశ్వరరావు, ఎంఈవో వి.సుధాకర్‌రెడ్డి, ఇన్చార్జ్ హెచ్ఎం విజయలక్ష్మిలు పాల్గొని మాట్లాడారు. వీధికుక్కలతో ప్రతిఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, కుక్కలుగుంపులుగా ఉన్నప్పుడు ఒంటరిగా వెళ్లకూడదని, పెంపుడు కుక్కలు బయటకు వెళ్లకుండా చూడాలని. ఆరుబయటకు తీసుకువస్తే వారి సంరక్షణలోనే తీసుకెళ్లాలని తెలిపారు. పెంపుడు కుక్కలు బయటికి వెళితే వీధికుక్కలకు ఉన్న రేబిస్‌వ్యాధిరి పెంపుడు కుక్కలకు సోకి, దానిద్వారా మీకు రావడ జరుగుతుందన్నారు. దారివెంట నడుచుకుంటూ వెళుతున్న సమయంలో కుక్కలకు దూరంగా వెళ్లాలని, అవికరిచిన వెంటనే సబ్బుతో కరిచిన గాయాలను శుభ్రం చేసుకుని, 24గంటలలోపు రేబిస్ ఇంజక్షన్ వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో, ఎంఆర్ఐ, ఏఆర్ఐ, స్కూల్ టీచర్స్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎం.అరవింద్‌రెడ్డి, పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పర్యటనలతో.. విజ్ఞానం.. వినోదం..

**చేనేత పరిశ్రమ, ఉదయ సముద్రం ప్రాజెక్టు సందర్శన**
**సులభంగా నేర్చుకునేందుకు క్షేత్ర పర్యటనలు**
**ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులకు మరపురాని అనుభవం**



చిట్యాల రూరల్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త : **తరగతి గదుల్లో పుస్తకాలు చదివినది ఒక అనుభవం... కళ్లముందు ప్రత్యక్షంగా చూసింది మరో అనుభవం. తరగతి గదుల్లో నేర్చుకున్న పాఠాలపై మరింత అవగాహనకు క్షేత్ర పర్య టనలు ఎంతగానో ఉపయోగ పడతాయి. బోధన నూతనత్వంతో పాటు పాఠ్యాంశాలు అతి సులభంగా నేర్చుకునేందుకు విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్తున్నారు. శనివారం చేనేత పరిశ్రమ, ఉదయ సముద్రం ప్రాజెక్టులను క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సందర్శించిన చిట్యాలకు చెందిన ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల అనుభూతి ఇది. విద్యార్థులు పుస్తకాల్లో చదివిన విషయాలు కళ్ళముందు ప్రత్యక్షమవ్వడంతో చూసి అబ్బురపడ్డారు. మేము ఇంతవరకు విన్నాం.. చదివాం.. కానీ ఇలా ప్రత్యక్షంగా చూడటం మొదటిసారి. ఇలాంటి పర్యటనలు జీవితాంతం గుర్తుండిపోయే పాఠం అని విద్యార్థులు ఉత్సాహంగా చెప్పుకున్నారు. ఈనేపథ్యంలో విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటనపై ప్రత్యేక కథనం.**

### మగ్గాల చప్పుళ్లు..బట్ట తయారీపై అవగాహన

చిట్యాల మండలం నేరడ గ్రామంలోని చేనేత పరి శ్రమను విద్యార్థులు సందర్శించి, నేత పరిశ్రమపై విద్యార్థులు అవగాహన పెంచుకున్నారు. అక్కడి మగ్గాల చప్పుళ్లు, నూలు తిప్పే శబ్దాలు, రంగు రంగుల బట్టలు కళ్లముందు ప్రత్యక్ష మయ్యాయి. చేనేత కార్మికుడు మిరియాల ప్రభాకర్ పత్తి వడకడం, నూలు తయారు చేయడం, కండెలు పట్టడం, మగ్గంపై బట్ట నేయడం వరకు మొత్తం ప్రక్రియను దశలవారీగా విద్యార్థులకు చూపిస్తూ వివరించారు. మేము ఇంత వరకు పుస్తకాల్లో మాత్రమే చదివాం. కానీ ఇక్కడి పవర్‌లూమ్, హ్యాండ్లూమ్ తేడాలు ప్రత్యక్షంగా తెలుసుకోవడం మాకు అద్భుతమైన అనుభవం కలిగింది. చిన్నపాటి నూలు నుండి బట్టగా మారే ప్రక్రియ ఎంతో ఆసక్తిని రేకెత్తించింది.

### ఉదయ సముద్రం ప్రాజెక్టు.. సాగునీటి పాఠం..

నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల



గ్రామం లోని ఉదయ సముద్రం ప్రాజెక్టును విద్యార్థులు సందర్శించారు. ఇది వ్యవసాయ ఆధారిత రిజర్వాయర్ కావడంతో దాని ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. నీరు ఉంటేనే పంటలు పండుతాయి. పంటలు ఉంటేనే మన జీవనం కొనసాగుతుందని గుర్తుచేశారు. విద్యార్థులు సాగునీటి విలువను అర్థం చేసుకున్నారు. రిజర్వాయర్ వద్ద నిల్వ ఉన్న నీరు, చుట్టూ పచ్చని పంటలు చూసి సాగునీటి విలువ పట్ల వారికి కొత్త అవగాహనతో పాటు అనుభూతి కలిగింది.

### నేరుగా సందర్శించడం చాలా బాగుంది !!

**పి. ఝాన్సీ, ఏడో తరగతి**



చేనేత పరిశ్రమలో బట్టలు తయారయ్యే విధానం మాకు కొత్తగా అనిపించింది. ఒక చిన్న నూలు దారంతో అద్భుతమైన రంగుల బట్టలు ఎలా తయారవుతాయో చూడటం నాకు ఆశ్చర్యం కలిగించింది. ఇది నిజంగా చేనేత కార్మికుల ప్రతిభ. మనం నిత్యం ధరించే వివిధ రకాల బట్టల తయారీ వెనక ఎంత కష్టం దాగివుందో తెలిసింది. పర్యటన ద్వారా మేము నేర్చుకున్న అంశాలు ఉన్నత తరగతులకు ఉపయోగకరంగా ఉంటాయి. తరగతి గదిలో నేర్చుకున్న దాని కంటే నేరుగా పరిశీలించడం చాలా బాగుంది.

### సందర్శించడం వల్ల చాలా విషయాలు తెలిశాయి.

**బొడిగె అలకనందన, తొమ్మిదో తరగతి**



క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లి సందర్శించడం వలన కొత్త విషయాలు ఎన్నో తెలుసుకున్నాను. ఉదయ సముద్రం ప్రాజెక్టు వద్ద రైతుల జీవితానికి నీటి ప్రాధాన్యత అర్థమైంది. ప్రాజెక్టుల నీటిపై రైతుల భవిష్యత్తు ఆధారపడినట్లు ప్రత్యక్షంగా తెలిసింది. పంట కోసం వారు చేసే కష్టాన్ని గౌరవించడం నేర్చు కున్నాను. నీరు లేకుంటే రైతు పరిస్థితి ఎంత కష్టంగా ఉంటుందో గ్రహించాం. ఇకపై ఆహారాన్ని వృథా చేయకూడదని నిర్ణయించుకున్నాం. మాకు పాఠ్యపుస్తకాల ద్వారా నేర్చిన జ్ఞానం కంటే ఎక్కువగా నేర్చుకున్న అనుభూతి కలిగింది.

### విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు !!


**పెద్ది నరేందర్, కరస్పాండెంట్**



విద్యార్థులకు క్షేత్రస్థాయి పర్యటనలు ఎన్నో రకాలుగా మంచి చేస్తాయి. విద్యార్థులు తరగతి గదుల్లో విన్న విషయాల కంటే క్షేత్రస్థాయి అనుభవం ఎక్కువగా గుర్తుంటుంది. అందుకే సాధ్యమైనంతవరకు క్షేత్ర పర్యటనలకు తీసుకెళ్తూ అనేక అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం. పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టుల ప్రాముఖ్యతను లోతుగా అర్థం చేసుకున్నారు. ఇలాంటి పర్యటనలు విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు పెంచి, భవిష్యత్తులో సమాజంలో మార్పు తీసుకొచ్చే పౌరులుగా ఎదగటానికి ఉపయుక్తం అవుతాయి.

## కేతేపల్లి మండలం ఎంపీటీసీ జడ్పిటిసి డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా

..! !ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 6



కేతేపల్లి మండలం లోని ఎంపీటీసీ,జడ్పిటిసి, డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను, అన్ని గ్రామపంచాయతీలు 16 లో మండల ప్రజా పరిషత్, కేతేపల్లి లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్లగొండ ఆదేశాల మేరకు ప్రచురించడం జరిగింది. కేతేపల్లి మండలములో మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలు, 1 జడ్పిటిసి స్థానం, పోలింగ్ కేంద్రాలు 55, మొత్తం వోటర్ల సంఖ్య 31084 పురుషులు, 15136, మహిళలు 15947, ఇతరులు1. 6 /9/ 2025 నుండి 8/ 9/ 2025 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. ఇట్టి కార్యక్రమములో ఎంపీడీవో బి. శ్రీనివాసరావు,జి. ఎంపీఓ , నాగలక్ష్మి ్మ, సిహెచ్ అరుణ, సీనియర్ అసిస్టెంట్, ఏ. సతీష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్, ఏ. మాధవి, జూనియర్ అసిస్టెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న కేతేపల్లి గ్రామ ప్రజలు

**లడ్డు వేలం పాటలో దక్కించుకున్న మాందాస్ నల్లాల సైదులు గౌడ్**

**ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 6** ఈరోజు కేతేపల్లిలో అయ్యప్ప ప్రాంగణంలో వినాయకుడి శోభాయాత్ర అనేది ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవం అనేది నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లడ్డును వేలం పాటలో 23,216 రూపాయలు మాందాస్ నల్లాల సైదులు గౌడ్ దక్కించుకున్నారు. అనంతరం సైదులు గౌడ్ మాట్లాడుతూ నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజుల నుండి ఘనంగా గణేశుని పూజలు కార్యక్రమాలు చేసినారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ వేలంపాటలో లడ్డును దక్కించుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందని వారి కుటుంబ సభ్యులు బంధు మిత్రులందరికీ కేతేపల్లి గ్రామ ప్రజలందరికీ వినాయకుని ఆశీస్సులు ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాచకొండ రమేష్, లక్ష్మణ్ ప్రభాకర్, వేణు రాంబాబు సతీష్ శివ సోనీ కార్తీక్ సందీప్ ఇతర గణపతి భక్తులు పాల్గొన్నారు.






## వసుదేవ కుటుంబం అంటేనే ఆర్యవైశ్యులు ఎస్సై కాంత్ కుమార్...

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 6



వసుదేవ కుటుంబం అంటేనే కుటుంబ సభ్యులందరు కలిసి ఒక్క దగ్గర ఉండి ఆనందంగా ఉండేదానినే వసుదేవ కుటుంబం అని అంటారని. స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఆర్యవైశ్యులు వాసవిభవన్లో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయన పాల్గొని ఆర్యవైశ్యులు అంటేనే వసుదేవ కుటుంబం లాంటిదని ఎక్కడ కూడా కులాలకు మతాలకు సంబంధించి వాడవాడలో రెండు మూడు విఘ్నేశ్వరులు ఏర్పాటు చేస్తారు. కానీ నార్కట్పల్లి ఆర్యవైశ్యులు మాత్రం ఒక దగ్గరే ఉండి అందరూ కలిసి ఒక చోటనే గణేష్ నవరాత్రులు నిర్వహించడం. ఎంతో ఆనందదాయకంగా ఉందని ప్రతి ఒక్కరు వీరిని ఆదర్శంగా తీసుకొని నిర్వహించాలని ఆయన అన్నారు. అనంతరం స్వామివారి పూజలో పాల్గొని అనంతరం కమిటీ సభ్యులు వారికి శాలువాలతో ఘనంగా సన్మానించి. తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదుపరి వారు ఏర్పాటు చేసిన అల్పాహారం కార్యక్రమంలో ఆయన కూడా పాల్గొని స్వీకరించి. ఆర్యవైశ్యుల అందరితో కలిసి తినడం ఆనందదాయకమని సంతోష వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మండల మహాసభ అధ్యక్షులు పిలకండి శ్రీకాంత్. పట్టణ మహాసభ అధ్యక్షులు పసునూరి శ్రీనివాసులు. మాజీ మండల మహాసభ అధ్యక్షులు పాల్వాయి భాస్కరరావు. పసునూరి దయాకర్. పాండురంగయ్య. చల్లా వాసుదేవులు. గంధం భాస్కర్ నల్లగొండ శ్రీనివాసులు. ఇడికుడ్ల బిక్షమయ్య. కర్నాటి శ్రీనివాస్. నల్లగొండ శ్రీనివాస్. పసునూరి వెంకన్న. గర్రె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం ఆలయాలు మూసివేత

*నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 6*

ఆదివారం 7 తారీఖున రాత్రి 9 గంటల తర్వాత చంద్రగ్రహణం ఏర్పడుతున్నది కావున చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం. శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయం గుట్ట పైన. నార్కెట్పల్లిలో శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవా లయం. మరియు మండలంలోని అన్ని దేవాలయం కూడా ఆదివారం మధ్యాహ్నాం 12 గంటల నుండి దేవాలయాలు మూసివేస్తున్నట్టు .అర్చకులు నిర్వాహకులు తెలిపారు. తిరిగి సోమవారం సంప్రోక్షణ పూజల అనంతరం పునర్దర్శనం ఉంటుందని దేవాలయ నిర్వాహకు తెలిపారు.

## మొదలైన ఎన్నికల సందడి

**ఓటర్లు పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల**

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 6**



గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా నార్కట్పల్లి మండలంలోని అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్ల ముసాయిదా జాబితా మరియు పోలింగ్ కేంద్రాల ముసయిదా జాబితా ను శనివారం మండల పరిషత్ కార్యాలయం లో, అన్ని గ్రామ పంచాయితీలలో ప్రదర్శించారు. ఓటర్ల ముసాయిదా జాబితా పై పోలింగ్ కేంద్రాల ముసా యిదా జాబితా పై అభ్యంతరాలను ఈనెల 06 నుండి 08 వరకు స్వీకరించబడతాయని ఎంపీడీవో ఉమేష్ తెలిపారు. అభ్యంతరాలను గ్రామపంచాయతీ కార్యదర్శి లేదా మండల పరిషత్ కార్యాలయంలో గాని స్వీకరించబడునని ఆయన తెలిపారు.




# పూర్తి నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు ప్రారంభించాలి

### పంట పొలాల ధ్వంసం ఆపాలి: సిపిఎం

*నల్గొండ రూరల్ సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*

565 జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తి నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే పనులు ప్రారంభించాలని 565 జాతీయ రహదారి బైపాస్ నిర్వాసితుల పోరాట కమిటీ గౌరవాధ్యక్షులు సయ్యద్ హాశం, మాజీ కౌన్సిలర్ ఎండి సలీం ఉట్కూరు వెంకట్రెడ్డి లు డిమాండ్ చేశారు. శనివారం 565 జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్వాసితుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గిరికబాయి గూడెం బైపాస్ లో ధ్వంసం చేసిన పంట పొలాలను పరిశీలించి నిరసన వ్యక్తం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పానగల్ నుండి సాగర్ రోడ్డు వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం 14 కిలోమీటర్లు నిర్ణయించి సుమారు 1170 మంది బాధితులను గుర్తించడం జరిగిందని అన్నారు ఇంకా 35!! బాధితులకు నోటీసులు కానీ నష్టపరిహారం కానీ అందలేదని అన్నారు నోటీసు నష్టపరిహారం ఇవ్వకుండా శుక్రవారం కాంట్రాక్టర్లు ఊట్కూరు వెంకట్ రెడ్డి సర్వే నెంబరు లో వరి కోతకు ఎదిగిన వరి పొలాన్ని ధ్వంసం చేశారని ఆరోపించారు. ఎక్కడ పనులు పూర్తికాకముందే పంట పొలాలు ధ్వంసం చేయడం ఏమిటని ప్రశ్నించారు. పూర్తి నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే పనులు ప్రారంభించాలని పంట మీద ఉన్న పొలాలకు కొంత సమయం ఇచ్చి పనులు చేయాలని కోరారు. సిపిఎం మద్దతు 565 జాతీయ రహదారి బైపాస్ భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్ట పరిహారం ఇవ్వకుండా పనులు ప్రారంభించడం



సరికాదని నష్టపరిహారం ఇవ్వాలని రైతాంగం చేస్తున్న పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. నల్గొండ పట్టణంలో ఎకరం రెండు కోట్లు ధర ఉండగా 10 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తామని రైతులను నష్టపరుస్తూ చేస్తున్న ప్రభుత్వ విధానాలు మానుకోవాలని రైతాంగానికి బహిరంగ మార్కెట్ కు రెండింతల ధర పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డిఓ అశోక్ రెడ్డికి భూనిర్వాసితుల పోరాట కమిటీ తరఫున వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు ఉట్కూరు వెంకట్ రెడ్డి, మహేష్, రఘురామరాజు, మల్లారెడ్డి, దుబ్బాక నాగేష్, దుబ్బాక మల్లేష్, దొండ వెంకన్న, మర్రి ముత్తయ్య, బుర్ర శంకరయ్య, బుర్ర లింగయ్య, మందడి పద్మమ్మ, నిదానంపల్లి కృష్ణయ్య, మందడి వెంకట్ రెడ్డి, బీపంగి కిరణ్ కుమార్, ఏంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మంత్రి కోమటిరెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

### నల్లగొండ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డా .. గన్ మెన్ల కోసం బిజెపి, బీఆర్ఎస్ నాయకుల తాపత్రయం .. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి



**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 6 :** నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్చుకోలేక బిజెపిబీఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి విమర్శించారు. శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నల్లగొండ పట్టణంలోని 1 నెంబర్ వినాయక విగ్రహం వద్ద గణేష్ నిమజ్జనం రోజు బిజెపి జిల్లా అధ్యక్షుడితో పాటు మాజీ ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు పట్ల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వారిద్దరి దిగజారుడు రాజకీయాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉత్సవ కమిటీ ఆహ్వానంతో నిమజ్జనం రోజు ఒకటో నెంబర్ విగ్రహం వద్దకు రావడం జరిగిందని అన్నారు. మంత్రి మాట్లాడుతుండగా తనను పైకి పిలవలేదని అక్కసుతో బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి ఘర్షణ వాతావరణం సృష్టించాడని ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.150 కోట్లతో లతీఫ్ షాప్ గుట్ట, బ్రహ్మంగారి ఘాట్ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పడం జరిగిందని తెలిపారు. మేము దేవుని దగ్గర ఎన్నడూ రాజకీయాలు చేయలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నో అభివృద్ధి పనులను చేస్తున్నాడన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేసు కోవడం జరిగిందని తెలిపారు. నల్లగొండ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డా అని స్పష్టం చేశారు. చిల్లర రాజకీయాల కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మేము సహనం కోల్పోతే గణేష్ నిమజ్జనం రోజే వారిద్దరికీ గన్ మెన్లు వచ్చేవారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన సాగుతుందని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం బిజెపి, బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తుంటారని విమర్శించారు. ఎక్కడ లేని విధంగా నల్లగొండలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు ఉందని ధ్వజమెత్తారు. గణేష్ నిమజ్జనం రోజు నల్లగొండలో జరిగిన సంఘటనే నిదర్శనం అని తెలిపారు. విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, కుసుకుంట్ల రాజిరెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప అశోక్ సుందర్, బొజ్జ శంకర్, సురిగి వెంకన్న గౌడ్, మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, ఇటికాల శ్రీనివాస్, పిల్లి యాదగిరి, పెండెం పాండు, ఎగ్గడి సుజాత, బొబ్బలి స్వరూప రెడ్డి, పిల్లి రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

# చిన్నారులు కష్టపడి చదివి జీవితంలో మంచి స్థానంలోకి రావాలి

### రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్

**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా కేంద్రంలోని పానగల్ లో ఉన్న చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ ను శ్రీమతి గజాల అంజుమ్ అక్తర్ తో కలిసి సందర్శించారు. చైల్డ్ కేర్ సెంటర్ లోని చిన్నారులను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ.. జీవితం ఘర్షణలతో కూడుకొని ఉన్నదని, ప్రతి ఒక్కరు కష్టపడి చదివితేనే ముందుకు వెళ్తారని, ముఖ్యంగా పిల్లలు తప్పనిసరిగా చదువుకోవాలని అన్నారు. చదువుకునేందుకు ప్రభుత్వం అనేక అవ కాశాలు, సౌకర్యాలను కల్పిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసు కోవాలని, భారత రాజ్యాంగం చదువుకునే హక్కును కల్పించిందని అన్నారు. గొప్పవారు కావాలనే పట్టుదల, సంకల్పం తో చదువుకోవాలని, ఎవరి భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉంటుందని, అప్పుడే సమాజంలో గౌరవంగా బ్రతకగలుగుతామని తెలిపారు. దాతల సహకారంతో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ ను నడిపిస్తున్న నిర్వాహక అధ్యక్షులు నాగసేనారెడ్డిని ఆయన అభినందించారు. ఈ కేంద్రం ద్వారా 500 మందిని చదివించి అభివృద్ధి చేయడం, 43 మంది అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చైల్డ్ కేర్ సెంటర్ లోని పని చేస్తున్న వారిని ఆయన సన్మానించారు. చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగసేనారెడ్డి మాట్లాడుతూ 2005 సంవత్సరంలో ప్రారంభించిన చారుమతి చైల్డ్ కేర్ సెంట్రల్ ద్వారా ఇప్పటివరకు 500 మందికి చదువులు నేర్పించి వారిని పెద్దవారిని చేయడం జరిగిందని, అందులో చాలా మంది ఉద్యోగాలు చేస్తుండగా, మరి కొంత మంది వివిధ ప్రొఫెషన్లలో స్థిరపడ్డారని తెలిపారు. దాతలు, స్నేహితులు, ఇతరుల సహాయంతో ఈ కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. సిడబ్ల్యుసి చైర్మన్ కృష్ణ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు మాట్లాడారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంత రెడ్డి, ఎల్ఐసి పాలసీదారుల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కట్ట వెంకటరెడ్డి, సి డబ్ల్యూ సి సభ్యులు వెంకన్న, డిపిసి సభ్యులు గణేష్, సిడిపిఓ నిర్మల, మేనేజర్ శ్రీలత, తదితరులున్నారు.




# నూతన మేనేజర్ గా మన్యం రాములు బాధ్యతల స్వీకరణ

*దేవరకొండ, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :*



తెలంగాణ గ్రామీణ బ్యాంకు నూతన మేనేజర్ గా మన్యం రాములు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు మేనేజర్ గా విధులు నిర్వహించిన బిజ్జం వెంకటేశ్వర్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నరసరావుపేట కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన మేనేజర్ రాములు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు,

# నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 6 :*



నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాల పైన పన్ను 18!!, 12!! నుంచి,5!!, 0!! మేర భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించింద కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పని చేస్తున్న నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర బిజెపి నల్గొండ అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశ ప్రజల కోసం నిత్యావసర సరుకులపై పన్ను భారాన్ని తగ్గించి, వారికి ప్రధాని మోదీ పండుగ కానుక ఇస్తే దీనివల్ల దేశం నష్టపోతోంది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడడం కన్నా సిగ్గుమాలిన వాదన తప్ప మరొకటి లేదన్నారు. ప్రపంచ దేశాలు ఆంక్షలకు, అధిక పన్ను కు భయపడుతుంటే, వాటన్నటినీ బేఖాతరు చేసి దేశ ప్రజలపై పన్ను భారం తగ్గించిన ధైర్యంగల దేశం భారతదేశమని, దమ్మున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జీఎస్టీ సంస్కరణలతో మధ్యతరగతి ప్రజలకు దసరా, దీపావళి పండుగలను ముందే తీసుకొచ్చిన మన మోదీ అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, బిజెపి నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతెపాక లింగస్వామి, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పకీరు మోహన్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం, గడ్డం మహేష్, ఓబీసీ మోర్చా మోర్చా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, పిన్నింటి నరేందర్ రెడ్డి, మంగలపెల్లి కిషన్, బీపంగి జగ్జీవన్, శివరామకృష్ణ, బలరాం, మధు, శాంతి స్వరూప్, నీరజ, తార, శ్యామ్, విజయేందర్ రెడ్డి, గిరి, మేకల అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని లడ్డు పాట లక్ష I. II16

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 6** నార్కెట్ పల్లిలో శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి భక్తమండలి నవశక్తి యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి లడ్డు వేలంపాట పెట్టగా అందులో బీజేవైఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పజ్జూరి వెంకటరెడ్డి ఒక లక్ష పదివేల 116 దక్కించుకోవడం జరిగింది. కమిటీ సభ్యులు ఆయనని పూలమాలతో సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు స్థానికులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే పుట్టగతులుండవు

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి**

*బీబీనగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ లకు పుట్టగతులు ఉండవని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. ఈనెల 9న భువనగిరిలోని దివ్య ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వక్రీకరణలు అనే అంశంపై జరుగు జిల్లా ప్రజా సదస్సు కరపత్రాలను బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తాలో శనివారం ఆవిష్కర చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ నాడు 1946 నుండి 1951 వరకు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశభక్తియుత పోరాటమని అన్నారు. ఆ సాయుధ పోరాటం మతాలకు, కులాలకు అతీతంగా జరిగిందని అన్నారు. ఆ పోరాటానికి మతం రంగు పులుమూతూ నాటి నుండి నేటి వరకు కూడా బిజెపి హిందూ మతం పేరుతో మతోన్మాదాన్ని ప్రేరేపిస్తూ విభజన రాజకీయాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. బీబీనగర్ మండలంలో కొమ్మిడి కోదండరామిరెడ్డి, చింతల యాదగిరిరెడ్డి, గుండమ్మ, బందెల రాములు, కొలను శివారెడ్డి ఇంకా అనేకమంది ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొన్నారని అన్నారు. ఈ ప్రాంత విముక్తి కోసం పోరాటంలో కొందరు, అటు తర్వాత తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా రాజకీయాల్లో నిలబడ్డారని గుర్తు చేశారు. వీరి పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈనెల తొమ్మిదిన భువనగిరిలో జరుగు ప్రజా సదస్సుకు ముఖ్య అతిథులుగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు లు హాజరవుతున్నారని అన్నారు. సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్, నాయకులు బండారు శ్రీరాములు , పంజాల జంగయ్య, లోకదాసు పవన్, లింగాల బాలయ్య, నోముల బస్వారెడ్డి, ఆకారం నాగరాజు, మణికుమార్, ఆనంద్, బత్తుల రాజు, మణికుమార్, దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు**



*భువనగిరి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*

:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు. శనివారం ఆయన భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో మొత్తం ఎన్ని ఉన్నాయని, అవి ఏ ఏ దశలో ఉన్నాయో సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రారంభం కానీ ఇండ్లు ఎన్ని ఉన్నాయని, సంబంధిత అధికారులను అడిగారు .ఇంకా మొదలు పెట్టని ఇల్ల నిర్మాణాలపై కలెక్టర్ ఆరా తీయగా వాళ్ళకి ఆర్థిక స్థోమత సరిగా లేక మొదలు పెట్టలేదని పంచాయతీ సెక్రటరీ కలెక్టర్ కు వివరించారు. ఇంటి ప్రారంభానికి వాళ్ల చేతిలో డబ్బులు లేకపోతే స్థానిక మహిళా సంఘాల సభ్యులకు చెప్పి సంఘం నుండి రుణాలు ఇప్పించాలని అన్నారు. ఏఈ లు కూడా ఆలస్యం చేయకుండా వెంట వెంటనే ఫోటో తీసి అప్లోడ్ చేస్తే లబ్ధిదారుల అకౌంట్ లలో వెంటనే డబ్బులు జమ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలు కలిగిన గొప్ప వ్యక్తి జిట్టా బాలకృష్ణారెడ్డి

**మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

*బీబీనగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*





ఉద్యమ నాయకులు సామాజిక స్పృహ కలిగిన జిట్టా బాలకృష్ణారెడ్డి గొప్ప నాయకత్వ లక్షణాలు కలిగిన మహోన్నత వ్యక్తి అని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కొనియాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో దివంగత జిట్టా బాలకృష్ణా రెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జిట్టా సతీమణి సునీత, తండ్రి బాల్ రెడ్డి వివిధ పార్టీల నాయకులు తో కలిసి జిట్టా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం తో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు మంచి పేరు తెచ్చిన నాయకుడు అని అన్నారు.. ఆయన చేసిన సేవలను ఎన్నడూ మరవలేనివని అన్నారు. జిట్టా బాలకృష్ణా రెడ్డి ఆశయాల కోసం ప్రతి ఒక్కరం పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. మండల వ్యాప్తంగా జిట్టా బాలకృష్ణారెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొండమడుగు మెట్టు మంగళ్ళ మైసమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిట్టా బాలకృష్ణారెడ్డి సతీమణి సునీత, తండ్రి బాల్ రెడ్డి తో పాటు వివిధ పార్టీల నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, వాకిటి గణేష్ రెడ్డి, మంచాల రవికుమార్, కొంతం లింగయ్య గౌడ్, ఎండి అక్బర్, గోలి నరేందర్ రెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, గాదె నరేందర్ రెడ్డి, చెంగల వెంకట కిషన్ రావు, పంజాల పెంటయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పిట్టల అశోక్, చింతల సుదర్శన్ రెడ్డి, చింతల లక్ష్మీ మ్నారాయణ, సామాల ప్రవీణ్ రెడ్డి, సోమారం శంకర్, కడెం సాయిలు, ఆల్వ మోహన్ రెడ్డి, చీర ఐలయ్య, శివగల్ల ఇస్తారి, నారగోని మహేష్, చెరుకు భాస్కర్ గౌడ్, గాండ్ల రవి, అమృతం శివకుమార్, సోం రమేష్, కడెం చంద్రశేఖర్, రంగ గోపాల్ గౌడ్, కనక బోయిన నాగరాజు, దేశం శ్రీకాంత్, దేశం విజయ్, ఇంజమూరి ప్రభాకర్, భువనగిరి సదానందం గౌడ్, శ్రీకాంత్ గౌడ్, జక్కి నగేష్, ఎలిమినేటి సుమన్ రెడ్డి, పాశం శంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మన్నే బాలరాజు, నివాస్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జిట్టా అమరేందర్ రెడ్డి, మధు, కాటమయ్య గౌడ్, కొంతం భాస్కర్ గౌడ్, బండమీది జంగయ్య, కనకబోయిన గోపాల్, రాజ మల్లేష్, మద్దూరి జంగయ్య, మంచాల నరహరి, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జాన మల్లేశ్, పంజాల రమేష్, దేవరకొండ శ్రీనివాస్, మీసాల నరసింహ్మా, సంతోష్ రెడ్డి, వేమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త*



:యాదాద్రి భునగిరి జిల్లా కేంద్రంలోని తెలంగాణ విద్యుత్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా సూపరిండెంట్ సుధీర్ బాబు హాజరు కాగా ఎస్ పిడిసిఎల్ కంపెనీ అధ్యక్షులు, సెక్రటరీల సమక్షంలో నూతన రీజినల్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా దొడ్డి యాదగిరి, ఉపాధ్యక్షులుగా యాట స్వరూప, ప్రధాన కార్యదర్శిగా బోయ మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు లుంబా నాయక్, సంయుక్త కార్యదర్శి బి.సుదర్శన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. జైపాల్, జిల్లా కోశాధికారి వి. మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా కే.కృష్ణవేణి, డి.సుధీర్, పి. నరసింహ, వి గోపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ జే.నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్ట శ్రీకాంత్, కోశాధికారి డి.శ్రీనివాస్, మహేష్ రఘునాథ్, డివిజన్ అధ్యక్షులు జానకిరామ్ కార్యదర్శులు పి. శ్రీనివాస్ జి. చిన్నా నాయక్ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్. సూర్య నారాయణ కార్యదర్శులు ఎం.బిక్షపతి బి.జంగయ్య సంయుక్త కార్యదర్శి యం. లింగస్వామి సబ్ డివిజన్ లీడర్లు డి.అశోక్ సిహెచ్. భాస్కర్ పి.మహేష్ కే. నరసింహ వెంకన్న, సెక్షన్ లీడర్లు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణనాధుని నిమజ్జనాలు చేసుకోవాలి

*బీబీనగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని పెద్ద చెరువు లో నిమజ్జన కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. చెరువు లో కొనసాగుతున్న నిమజ్జన తీరును స్వయంగా పరిశీలించి పలు సూచన చేశారు. శుక్రవారం రాత్రి నుంచి ఇప్పటివరకు ఎన్ని విగ్రహాలు నిమజ్జనం చేశారని, ఇంకా మండలం, జిల్లా నుండి ఇంకా వచ్చే విగ్రహాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు, లేకుండా ప్రశాంతంగా నిమజ్జన వేడుకలు జరిగేలా చూడాలి అన్నారు. శనివారం కూడా హైదరాబాద్ నుండి విగ్రహాలు వస్తున్నాయని, ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతగా వాతావరణం లో నిమజ్జన కార్యక్రమాలు చేయాలని, అన్ని శాఖ ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులకుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



*గుండాల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*

రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల భాగంగా ఈనెల 9న భువనగిరి దివ్య ఫంక్షన్ హాలులో జరిగే ప్రజా సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ గుండాలలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జాగీర్దార్లు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన చారిత్రక గెరిల్లా పోరాటం. బానిసత్వంలో మగ్గుతున్న రైతాంగాన్ని, ప్రజలను ఐక్యం చేసి సుమారు మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, దాదాపు 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన మహోన్నత పోరాటం ఇది" అని గుర్తుచేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ భూస్వాములు, జాగీర్దారుల పక్షాన నిలిచి సాయుధ పోరాటానికి వ్యతిరేకంగా పనిచేసిన ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ బిజెపి ఇవాళ ఓట్ల కోసం ఈ పోరాటాన్ని మతాల మధ్య ఘర్షణగా చూపించే ప్రయత్నం చేస్తోందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే బిజెపి కుట్రలను తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా గణనాథుని శోభయాత్ర

*మద్దిరాల /సెప్టెంబర్6: ప్రభత వార్త:*



మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో గణనాథుని శోభ యాత్ర ఘనంగా నిర్వహించారు. ప్రజలు గణనాథుడికి నవరాత్రి పూజలు నిర్వహించి ఆటలు పాటలతో కోలాట బృందాలతో మహిళలు పిల్లలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథన శోభ యాత్రచేశారూ. పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేటట్లు చూశారు.

## ప్రాదేశిక ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

. త్రిపురారం. ప్రభాతవార్త:

రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల / జిల్లాపరిషత్ ప్రాదేశిక ముసాయిదా ఓటర్ల, పోలింగ్ కేంద్రాల జాబితాను జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణాధికారి బి. శ్రీనివాస రావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 12 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలకు సంబంధించి 66 పోలింగ్ కేంద్రాలలో 36, 698 మంది ఓటర్ల జాబితాతో పాటు, ఆయా ప్రాదేశిక నియోజకవర్గం వారీగా ఫోటో ఓటర్ల జాబితాను ప్రాదేశిక నియోజకవర్గం హెడ్ క్వార్టర్ల ప్రదర్శించినట్లు తెలిపారు.వీటి పై అభ్యంతరాలు ఉంటే ఈనెల 8న మండల పరిషత్ కార్యాలయంలో జరిగే అఖిలపక్ష సమావేశంలో వ్రాతపూర్వకంగా ఆధారాలతో సమర్పించాలన్నారు. పారదర్శక ఓటర్ల జాబితా తయా రీలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ అధ్యక్ష/ కార్యదర్శులు, నాయకులు



అధికారులకు సహకరించి అర్హులైన ఓటర్లందరిని ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చూడాలన్నారు. ఈనెల 10న తుది జాబితా ప్రకటించనున్న ట్లు తెలిపారు. అనంతరం ఆయన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పోలింగ్ కేంద్రాల వివరాలు, మౌళి క వసతుల కల్పన తదితర ఏర్పాట్లపై సమీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, ఎంపీవో బత్తుల వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ మహేష్ తదితరులున్నారు.

## గంజాయి ముఠా అరెస్ట్

మిర్యాలగూడ. సెప్టెంబర్ 6(ప్రభాతవార్త:

శనివారం వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వన్ టౌన్ పీఎస్ లో డీఎస్పీ రాజ శేఖర రాజు గంజాయి కేసు వివరాలను వెల్లడించారు. పట్టణంలోని రాంనగర్ బంధం హనుమాన్ వెంచర్ లో గంజాయి ముఠా విక్రయాలు సాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ మండలం బాదలా పురం గ్రామ పరిధిలోని వైష్ణవి, ఆంజనేయ రైస్ మిల్లుల్లో బీహార్ కు సొగం ధ్ కుమార్ సింగ్ అలియాస్ సునీల్, కరణ్ కుమార్ పాశ్వాన్ హమాలీలుగా పని చేస్తున్నారు. వీరిద్దరూ తరచుగా మిర్యాలగూడ నుంచి బీహార్ కు రాకపోకలు సాగిస్తూ గంజాయిని తెచ్చి మొదట పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన రైస్ మిల్ కార్మికుడు కుక్కల వంశీ, బీటెక్ స్టూడెంట్ దైద జగదీష్, తాళ్లగడ్డకు చెందిన రైస్ మిల్ ఆపరేటర్ షేక్ హైమద్, అకౌంటెంట్ జంపాల నిఖిల్ లకు రూ. 9 వేలకు రెండు కేజీల గంజాయిని అమ్మినట్లు తెలిపారు. వీరంతా ముఠాగా ఏర్పడి గంజాయి తాగుతూ



మిర్యాలగూడ ప్రాంతంలో విక్రయాలు సాగిస్తున్నట్లు తెలిపారు. 100 గ్రాముల గంజాయి ప్యాకెట్ రూ. 2500 లకు అమ్ముతున్నట్లు తెలిపారు. మొత్తం రూ. వేలు రాగా పంపకాలు చేసుకొని జల్సా లు చేసినట్లు చెప్పారు. నిందితుల నుంచి 5 సెల్ ఫోన్లు, 1.140 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వన్ టౌన్ సీఐ నాగ భూషణ రావు, ఎస్సై సైదిరెడ్డి, సిబ్బంది నల్లగంతుల శ్రీను, గండికోట నర్సింహా, బూర వీరబాబు, నిమ్మనగోటి సంధ్య, భీమనపల్లి ప్రసాద్ ఉన్నారు.

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల డ్రాఫ్ట్ జాబితాల ప్రదర్శన



మోతె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త..

.2025 ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో మోతె మండల పరిషత్ కార్యాలయంలో శనివారం డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు, ఓటర్ లిస్టులను ఎంపీడీవో ఆంజనేయులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 262 వార్డులు , 37,827 మంది ఓటర్లు ఉన్నారని అందులో 18,731పురుషుల ఓటర్లు , 19087 మహిళా ఓటర్లు,5 గురు ఓటర్లు ఇతరులు ఉన్నారని తెలిపారు.ఈ జాబితాలపై అభ్యంతరాలు స్వీకరించేందుకు ఈ నెల 8న రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలి

రామన్నపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త..

రైతాంగానికి సరిపడా సకాలంలో యూరియాను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సిపిఎం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం మండల వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీ ఖాన్ కు వినతి పత్రాన్ని అందించారు. రైతులు పడిగాపులు కాస్తున్నారని, అందరికీ సరిపడా యూరియా అందించడం కోసం వ్యవసాయ అధికారులు వ్యవసాయ సహకార సంఘం నిర్వాహకులు కృషి చేయాలని విన్నవించారు. ఇప్పటికే వరి ఇతర పంటలకు యూరియా అందకపోవడంతో పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగె సోములు, తొలుపునూరి శ్రీనివాస్,మునికుంట్ల లెనిన్, శానాగొండ వెంకటేశ్వర్లు, బావండ్లపల్లి సత్యం,బండ జగన్మోహన్ రెడ్డి, శానాగొండ రాము, జనపాల లక్ష్మణ్, జల్లెల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా సంతోషి మాత దేవాలయం మూసివేత

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం ఆదివారం సాయంత్రం మూసివేయనట్లు దేవాలయం అధ్యక్ష , కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మాండ్లపల్లి మురళీధర్ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం రాత్రి 956 నిమిషముల నుండి అర్ధరాత్రి 1 26 నిమిషముల వరకు సంపూర్ణ రాహుగ్రస్త చంద్రగ్రహణం ఉన్నందువలన ఆదివారం ఉదయం 11 గంటల వరకు తెరిచి వుంచి ఆ తదుపరి ఆలయం మూసివేసి తిరిగి సోమవారం ఉదయం 6 గంటలకు ఆలయమును తెరిచి సంప్రోక్షణ కార్యక్రమములలో భాగంగా దేవాలయంలో వేంచేసియున్న శ్రీ సంతోషిమాత, శ్రీ సత్య సాంబశివుడు, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ క్షేత్రపాలక ఆంజనేయస్వామి, శ్రీ మానస దేవి, శ్రీ సంతాన నాగదేవత, నవగ్రహాలకు అభిషేకం నిర్వహించి నిర్వహించి తదనంతరం ఉదయం 9 గంటల తరువాత భక్తులకు దర్శనము ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం వేళ భక్తులు నిర్వహించే అష్టోత్తర, కుంకుమార్చనలు రద్దు చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11 వరకు యధావిధిగా పూజలు నిర్వహించనున్నందున భక్తులు సహకరించాలని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ పాలన అధికారులు విధులు నిర్వహించాలి.

సూర్యాపేట, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ పాలన అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రామ పాలన అధికారుల కౌన్సెలింగ్ లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని,అభ్యర్థి సొంత నియోజకవర్గం కాకుండా వేరే నియోజకవర్గంలో ఖాళీల జాబితా ప్రదర్శిస్తూ వారి ఐచ్ఛికాల మేరకు పోస్టింగ్ లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.నియామక పత్రాలు తీసుకున్న గ్రామ పాలన అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.




## ఓటర్ జాబితా ప్రదర్శన సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ. సెప్టెంబర్ 6 ప్రభాతవార్తతెలంగాణ



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అడవిదేవులపల్లి మండలం పరిధిలోని ఎంపీటీసీలు/జడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల వారిగా ఫోటో ఓటర్ల జాబితాను కార్యాలయం ప్రాంగణంలో ప్రదర్శించినట్లు ఎంపిడివో మాతంగి రమేష్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం పరిధిలో మొత్తం మొత్తం 5 ఎంపీటీసీలు, 1 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయన్నారు. మొత్తం 26 పోలింగ్ కేంద్రాల పరిధిలో 14674 మంది ఓటర్లు నమోదు అయినట్లు తెలిపారు. జాబితా తయారీ పై అభ్యంతరాలు ఉన్నట్లయితే 8వ తేదీ వరకు ఆధారాలతో కార్యాలయంలో సమర్పించవచ్చని. అన్ని రాజకీయ పార్టీ లు ప్రజా సంఘాల ప్రతినిధులను ఆయన కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

త్రిపురారం. ప్రభాతవార్త:



ప్రస్తుత వర్షాకాలంలో నెలకొన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అంటూ సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వాటి పట్ల ప్రమాదంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ మాలోత్ సంజయ్ అన్నారు. శనివారం స్థానిక గిరిజన మినీ బాలికల గురుకులపాఠశాలలో విద్యార్థినిలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి,వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గురుకులాలతో పాటు, సంక్షేమ వసతి గృహాలు పాఠశాలల్లోని విద్యార్థులకు ఆరోగ్య సమస్యలపై అవగాహన సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంఈఓ రవి నాయక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా మినీ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ప్రస్తుతం వివిధ అనారోగ్య కారణాలతో 25 మంది స్వగ్రామాలకు వెళ్లినట్లు తెలిపారు. , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. భారతి , వైద్య ఆరోగ్య సిబ్బంది నూర్జహాన్, లెల్లెందుల నళిని కాంత్, రాజశేఖర్ తదితరులున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

త్రిపురారం. ప్రభాతవార్త:



మండలంలోని కామారెడ్డి గూడెం 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రంలో నూతన బ్రేకర్ పనులు జరుగుతున్నందున ఆ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఈనెల 7న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 4:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్న ట్లు విద్యుత్ ఏఈ అ దావత్ బాలు తెలిపారు. శనివారం ఆయన ఈ మేరకు విడుదల చేస్తూ అన్ని రకాల వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సేవలందించేందుకుగాను ఈ పనులు చేపట్టినందున ఈ ఉపకేంద్రం పరిధిలోని కామారెడ్డి గూడెం, జి అన్నారం, లక్ష్మీపురం, బృందావనపురం, దుగ్గే పల్లి గ్రామాలలోని వినియోగదారులందరూ విద్యుత్ సిబ్బంది, ఉద్యోగులకు సహకరించాలన్నారు.

# అంగరంగ వైభవంగా గణేష్ శోభాయాత్ర

## ఆధ్యాత్మికతతో పరవశించిన శ్రీ కోదండ రామాలయం

నేరేడుచర్ల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో గత 11 రోజులుగా నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో ముగింపు రోజైన శనివారం అంగరంగ వైభవంగా గణేష్ శోభాయాత్రను నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో, భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా ముగింపు పూజ నిర్వహించారు, నవరాత్రుల సందర్భంగా నిత్య పూజలు అందుకున్న వెండి గణపతి విగ్రహాన్ని ఎర్ సింగ్ నవీన్ జాహ్నవి దంపతులు 50516 రూపాయలకు, లద్ద వంగాల రవీంద్ర చారి50016 రూపాయలకు, ఊరేగింపు ప్రారంభ తొలి కొబ్బరికాయ రాచకొండ రామచంద్రరావు 10516 రూపాయలకు, తొలి బిందె చింతకుంట్ల



పూర్ణ చంద్రారెడ్డి 2516 రూపాయలకు దక్కించుకోగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని పూలమాలలతో సన్మానించారు, అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ పై గణపతిని ఏర్పరచి మేళ తాళాలతో, కోలాట ప్రదర్శనలతో, మహిళల నృత్యాలతో జై గణేశాజై జై గణేశా నినాదాలు చేస్తూ భక్తి పారవశ్యంతో పరవశించి వీధి వీధినా ఊరేగించి అనంతరం సాగర్ కాలువలో నిమజ్జనం చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, పులిజాల వెంకటరమణారావు, నాగండ్ల శ్రీధర్, ఉప్పల కృపాకర్, తాటికొండ వెంకటరెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు, గొల్ల సుధాకర్, జెట్టి వెంకటేశ్వర్లు, మా శెట్టి సైదయ్య, భరత్, కత్తి సుధాకర్ రెడ్డి, రెడ్డి మల్ల వెంకట రమణారెడ్డి, కొప్పు లక్ష్మీ నారాయణ గౌడ్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, పొనుగోటి జంగారావువెంగళరావు, మర్రు శ్రీనివాసరావు, కట్ట గణేష్ రెడ్డి, తాళ్లసురేష్ రెడ్డి, ఆరె కృష్ణారెడ్డి, ఇనపాల పిచ్చిరెడ్డి, కొనతం నారాయణరెడ్డి, అమర్ లింగం, జగిని సురేష్, కొనతంసీతారాం రెడ్డి, కుంకు చిన్నయ్య, వల్లభనేని మాధవరావు, కొనతం నాగిరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, మా శెట్టి మోహన్, నాగండ్ల వెంకటేశ్వరరావు, గురువయ్య, తదితరులు పాల్గొన్నారు




## కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి



హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ రెగ్యులర్ చే యాలని సిపిఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు, మాజీ డి వై ఎఫ్ ఐ కమిటీ డివిజన్ అధ్యక్షుడు పల్లె వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో నాయకుడు రామారావు అనిల్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేయాల న్నారు. స్థానికంగా భూ వనరులు వినియోగించుకుంటున్న పరిశ్రమల యాజమాన్యాలు స్థానిక నిరు ద్యోగ యువతకు ఉద్యోగ అవకా శాలు ఇవ్వాలని, అవస్థాపన సౌకర్యాలను పెంచాలని కోరారు. ప్రైవేట్ సంస్థల్లో, పరి శ్రమల్లో రిజర్వేషన్ ను అమలు చేయా లన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణం భర్తీ చేయాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రేపాకుల మురళి, డివైఎఫ్ ఐ పట్టణ కార్య దర్శి మీసాల వీరబాబు, పట్టణ అధ్యక్షులు ఇందిరాల నరేష్, గొట్టి అబ్రహం, నకినబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాణి ఇంగ్లీష్ మీడియం లో గురుపూజోత్సవము



నేరేడుచర్ల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భారతదేశ మొదటి ఉప రాష్ట్రపతి, దేశ రెండవ రాష్ట్రపతి, ఉత్తమ ఉపాధ్యాయులైన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఆయా తరగతి విద్యార్థులు శాలువాలు బొకేలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు, అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కొణ్ణత. సీతారాంరెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మితమ వుతుందని విద్యార్థులందరూ ఉన్నత విలువలు కలిగి, ఉత్తమ పౌరులుగా ఎదిగి, కుటుంబానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేత ఎస్ కె ఎన్. ప్రసాద్ మృతి కి సంతాపం

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణం సుందరయ్య నగర్ కాలని కి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎస్.కె.ఎన్ ప్రసాద్ ఆకస్మిక మృతి పట్ల టీడీపీ పార్టీ తో పాటు పలు పార్టీల నాయ కులు తీవ్ర విచారం వ్యక్తం చేసి పార్థివ దేహం పై పూల మాలవేసి సంతాపం తెలి పారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ టీడీపీ పార్టీకి ఆయన అందించిన సేవలు మరువలేనివని అభివృద్ధి కి నిస్వార్థంగా కృషి చేశారని గుర్తు చేశా రు. పార్టీకి కష్ట కాలంలో అండ గా నిలిచి, కార్యకర్త లకు స్ఫూర్తిగా నిలిచారని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన మరణం పార్టీకి తీరనిలోటు అన్నారు. కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్ర మం లో తెలుగు దేశం పార్టీ అడహక్ కమిటీ సభ్యులు షేక్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అట్లూరి హరి బాబు, సయ్యద్ రఫీ, చిలక రాజు లింగయ్య, ములకల పల్లి సీతయ్య, ములకల పల్లి రామ్ గోపి, కోల శ్రీనివాస్ గౌడ్ అత్తూరి రమేష్. షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం యూరియా కొరత తీర్చాలి

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :



ప్రభుత్వం యూరియా కొరత తీర్చి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖరీఫ్ సీజన్లో యూరియా, ఇతర ఎరువులు పూర్తిస్థాయిలో అందించే విధంగా కృషి చేయాల ని కోరారు. యూరియా కోసం రైతు కుటుంబాలకు చెందిన ప్రతి ఒక్కరూ వ్యవసాయ కార్యా లయాల, పరపతి సంఘాల ముందు రోజులకొద్దీ ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొని ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటి కైనా డిమాండ్ కు అనుగుణంగా వెంటనే యూరియా రైతాంగానికి అందించాలని కోరారు. జిల్లాలో గత యాసంగి సీజన్లో ఐకెపి, పరపతి సంఘాల సొసైటీల ద్వారా రైతులు అమ్ముకున్న ధాన్యానికి ప్రభుత్వం ఇస్తానన్న 5 వందల బోనస్ మూడు నెలలు గడుస్తున్నా నేటికీ అందించ లే దని విమర్శించారు. వెంటనే బోనస్ అందించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట రెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదు లు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యు లు రేపాకుల మురళి, తుమ్మ కొమ్మ యోన, శీలం వెంకన్న, చింతకాయల మల్లయ్య, పంగ వెంకటి, ముసిని శంబయ్య తది తరులు ఉన్నారు.

## జడ్ పి టిసి, ఎంపీటీసీ ముసాయిదా ఓటర్ జాబితా విడుదల



నేరేడుచర్ల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని జెడ్ పి టి సి, ఎంపీటీసీ ముసాయిదా ఓటరు జాబితాను శనివారం ఎండిఓ సోమ సుందర్ రెడ్డి తో పాటు ఆయా కేంద్రాల లో విడుదల చేశారు, మండలంలో 42 బూతులలో 22142 ఓటర్లు, దావారంలో 3010, మేదారంలో 3985, కల్లూరులో 2084, పెంచికల్ దిన్న లో 2542, సోమవారంలో 2784, చిల్లేపల్లిలో 2865, దీర్ఘంచర్ల లో 4872 మంది ఓటర్లు నమోదు అయినట్లు విడుదల చేశారు

## రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు



నేరేడుచర్ల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలో100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో 97 వ రోజు శనివారం రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించారు, స్థానిక1వ వార్డులో తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం డెంగ్యూ మలేరియాపై ర్యాలీ తీసి దోమల వ్యాప్తి చెందకుండా ఇండ్లలో వీధులలో మురుగు కాలువల వద్ద స్ప్రేయింగ్ చేసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించాలనివార్డు ప్రజలకు అవగాహనకల్పించారు. రహదారులవెంట వున్న పిచ్చి మొక్కలను తొలగించారు, పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను సమ భావన సంఘాలు వీధి వ్యాపారులు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు, నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను, ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. వన మహోత్సవం లో రోడ్డుకి ఇరువైపుల మొక్కలు నాటారు, 8వ వార్డులో మొక్కలకు నీళ్ళు పోశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది. మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘంసభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

## మార్కండేయ ఆలయం వద్ద అన్నప్రసాదం

రాజాపేట సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలోని మార్కండేయ దేవస్థానంలో నవరాత్రి ఉత్స వాల వినాయకుని వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఆడెపు లక్ష్మీ నారాయణ, ఆడెపు రాజు, ఆడెపు ఉపేందర్, సకినాల ఉపేందర్, ఆడెపు రామకృష్ణయ్య, చంచు నారాయణ, గౌటె లక్ష్మణ్, పుట్టబత్తినివెంకటేశం, బాబు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

## ఆధార్ నవీకరణ కేంద్రం లేక ఇక్కట్లు

నేరేడుచర్ల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

నేరేడుచర్లలో ఆధార్ నవీకరణ కేంద్రం లేక ప్రజలు ఇక్కట్ల గురవుతున్నారని సామాజిక కార్యకర్త మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ శనివారం ఆందోళన వ్యక్తం చేశారు . భారతదేశంలో ప్రతి అవసరానికి ఆధార్ తప్పనిసరి అవ్వడం నవీకరణ చేసుకోవడం తప్పనిసరి కావడం తో కొన్ని రోజులు నవీకరణ కేంద్రంనడిపిన ఎక్కువమంది ప్రజలు ఉపయోగించుకోలేక పోయారు. ప్రభుత్వ అవసరాల నిమిత్తం ఉపయోగించే ఆధార్ కార్డుకు నవీకరణ లేకపోవడంతో ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. మిర్యాలగూడ ,హుజూర్నగర్ ప్రాంతాలకు వెళ్లి చేయించుకోవాల్సిన పరిస్థితి. అక్కడికి వెళ్ళగా నే బారులు తీరిన ప్రజలతో గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తుందని, ఒక్కోసారి ఆన్లైన్ సేవలు పనిచేయడం లేదని చెప్పడంతో వెనుదిరిగి పదేపదే వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఉన్నతాధికారులు గమనించి నేరేడుచర్లలో ఆధార్ నవీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని కోరారు




## చింత కింది మురళిని బీఆర్ఎస్ పార్టీ బహిష్కరిస్తున్నాం

**ఆలేరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు,మాజి సర్పంచ్ చింతకింద మురళిని బీఆర్ఎస్ పార్టీ నుండి ఆరు సంవత్సరాల పాటు బహిష్కరించినట్లు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి చేనేత కళాకారులకు కేసీఆర్ ప్రవేశపెట్టిన త్రిఫ్టు పథకం ద్వారా రావలసిన లబ్ధిని బినామీల ద్వారా చింతకింద మురళి మాజీ సర్పంచ్ 70 లక్షల రూపాయలు కాజేసాడని,అట్టి విషయం గతంలో పార్టీలకతీతంగా జిల్లా కలెక్టర్, ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అయినా ఇప్పటివరకు అతని మీద చర్యలు తీసుకోవడం లేదని పార్టీకి తెలియజేస్తున్నాం. కావున పార్టీ ఇట్టి విషయంలో కులంకషంగా చర్చించి



చింతకింది మురళిని పార్టీ నుండి ఆరు సంవత్సరాలు బహిష్కరిస్తున్నట్టు తెలిపారు .ఈరోజు నుండి అతనికి బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని బహిరంగంగా తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమం లో చేనేత సహకార సంఘం అధ్యక్షులు గట్టు రాజు, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజి కౌన్సిలర్ బేతి రాములు, ఆడెపు బాలస్వామి, మాజి ఎంపీటీసీ బింగి రవి, చింతకింది వెంకటేష్,డాక్టర్ మురహరి, లక్ష్మణ్,మొరిగాడి వెంకటేష్,జింకల రామకృష్ణ, పంతం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ రైతాంగ పోరాటం జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా నాయకులు మంగ నరసింహులు**

**రాజాపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**



నిజాం నిరంకుశ పాలన జాగిర్దర్ జమీందార్ భూస్వాముల ఆగడాలు సహించని సామాన్యులు రైతులు కష్టజీవులు కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని సిపిఎం జిల్లా నాయకులు మంగ నరసింహులు అన్నారు.శనివారం రాజపేట మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9న భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ సాయిశ్రీనివాస్ (దివ్య) ఫంక్షనాల్లో సిపిఎం జిల్లాకమిటీ ఆధ్వర్యంలో జరిగే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రజావిజయాలు వాస్తవాలు వక్రీకరణలు అనే అంశంపై జరిగే జిల్లా సదస్సుకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ లు హాజరవుతున్నారని అన్నారు.సదస్సును జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బబ్బూరి పోశెట్టి,సిపిఎం మండల కార్యదర్శి కటికల రామచంద్రం, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాముకుంటలో సామూహిక కుంకుమార్చన

**రాజాపేట,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**



రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో శనివారం ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 11వ, రోజు శనివారం తిరునహరి నరేష్ పంతులు పూజా కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంగళ హారతులతో శ్రీ స్వామివారిని కొలిచారు.

## తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో పుణ్య క్షేత్రాల సందర్శన

**రాజాపేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :**



రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్యులు శనివారం తమిళనాడు,కేరళ రాష్ట్రాలలోని పలు పుణ్యక్షేత్రాలను ఆధ్యాత్మిక స్థలాలను సందర్శించారు.తమిళనాడు రాష్ట్రంలోని భవాని ఆలయం వద్ద నిద్ర చేసి శ్రీ సంగమేశ్వర స్వామి భవాని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఈశా ఫౌండేషన్ సందర్శన చేశారు. వడక్కునాథన్ ఆలయంలోని నేతి శివలింగం, గురువాయూర్ శ్రీకృష్ణుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బెజగం నాగ భూషణం, మార్త జగదీశ్వర్, నంగునూరు రాజు, బెజుగం శ్రీనివాసులు, గంగిశెట్టి రాజు, బుడమ సత్య నారాయణ, పుల్లూరు శ్రీనివాసులు, బెజుగం సంతోష్, పెద్ది సంతోష్, ఉప్పల శ్రీనివాసులు, ఉప్పల రమేష్ తదితరులున్నారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**తుర్కపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఒక్కరోజు విధులను నిర్వర్తించి అందర్నీ అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రతిమ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, రాబోవు కాలంలో పిల్లలు ఉపాధ్యాయులు చెప్పింది మంచిగా విని చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్గా దుర్గాప్రసాద్ ,డీఈఓ గా వినోద్ కుమార్, ఎంఈఓ గా శ్రీ వర్షిని, కరస్పాండెంట్ గా చైత్రిక్, డైరెక్టర్ గా పెండెం అక్షిత,ప్రిన్సిపల్ గా శ్రీనిధి బాధ్యతలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో కేసరి అరుంధతి విద్యాలయం ప్రిన్సిపల్ ప్రసన్న, ఉపాధ్యాయులు లావణ్య, రామ లీల, రాజేశ్వరి, శైలజ, కల్పన, శిరీష స్వీటీ రెడ్డి, నవనీత ,కవిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కండేయ ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ

**రాజాపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**



రాజపేట మండల కేంద్రంలోని మార్కండేయ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల వినాయకుని వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఆడెపు లక్ష్మీనారాయణ, ఆడెపు రాజు, ఆడెపు ఉపేందర్, సకినాల ఉపేందర్, ఆడెపు రామకృష్ణయ్య, మంచు నారాయణ, గౌటే లక్ష్మణ్, పుట్టబత్తినివెంకటేశం, బాబు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

## వినాయకుని లడ్డూని లక్ష కు కైవసం చేసుకున్న బుర్రి రాము

**తుర్కపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ కాలనీలో శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డూని లక్ష ఒక్క రూపాయికి బుర్రి రాము మాధురి దంపతులు వేలంపాటలో కైవసం చేసుకున్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాటలో దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు రమాకాంత్ శర్మ ,బోయిని రాజు, గంగారబోయిన శివ, కళాసికం నితీష్ కుమార్ ,ఎలగల నవీన్, సుంకరి శశి ,భాను, తరుణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి:ఎంపీడీవో

**తుర్కపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:**



జడ్పిటిసి,ఎంపిటిసి ఎలక్షన్ 2025 సంవత్సరానికి సంబంధించి తుర్కపల్లి మండలంలోని 10 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహణకై డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను, ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాను విడుదల చేసినట్లు ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 55 పోలింగ్ స్టేషన్లో 27,977 ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 13846,మహిళలు 14,131 మంది ఉన్నారని అన్నారు. తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీలో కూడా ఓటర్ లిస్టు పోలింగ్ స్టేషన్ ల జాబితాను విడుదల చేసినట్టు తెలిపారు. ఓటర్ జాబితా, ముసాయిదా పోలింగ్ స్టేషన్ల పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 8వ తేదీ వరకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, పంచాయతీ ఆపరేటర్స్ ఎండి ఇమ్రాన్ ఎం లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

# టి యు జేఏసీ ఆధ్వర్యంలో తిరుమలగిరిలో గోడపత్రిక ఆవిష్కరణ

**తిరుమలగిరి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త.**

మున్సిపల్ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ పులే చౌరస్తాలో ఈనెల 12 తారీఖున టి యూజేఏసీ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నా విజయవంతం చేయాలని కోరుతూ గోడపత్రిక ఆవిష్కరణ చేశారు , ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిటి యు జె ఎ సి మహిళా విభాగం రాష్ట్రఅధ్యక్షురాలు కోతి మాధవి, సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణకు దిక్కర స్వరం ఉంది పోరాటపటిమ ఉంది త్యాగాల గురుతులు ఉన్నాయి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన సాయుధ రైతాంగ పోరాటంలో వేలాదిమంది తెలంగాణ బిడ్డలు రక్తార్పణం చేశారు. నిజాం నుంచి విముక్తి పొందిన తెలంగాణ సీమాంధ్ర పెట్టుబడ ి దారులకబంధహస్తాల్లో నలిగిపోయింది. ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను మరిచి చేసిన వాగ్దానంలో అమలు చేయడం లేదు కనుకనే ఉద్యమకారులు మరోసారి మన హక్కుల కోసం దండెత్తవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో



తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మురళి ఎస్ కే చాంద్ పాషా,రాష్ట్ర నాయకులు బైరబోయిన వెంకన్న ఎండి రెహమాన్ అలీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, సిపిఎం పార్టీ మండల నాయకులు కడెం లింగయ్య టిఆర్ఎస్ జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్ నాయకులు వంగరి బ్రహ్మం చేను శ్రీనివాస్ రామచంద్ర గౌడ్ చిక్కుల పల్లి శ్రీనివాస్ పులిమాటి వెంకన్న ఎర్ర గణేష్ కందుకూరి వెంకన్న మిర్యాల యాదగిరి పులిమామిడి మల్లయ్య నలుగురి రమేష్ పులిమామిడి సోమయ్య, జలాల్ పురం వెంకన్న ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు

# తుంగతుర్తి మెయిన్ రోడ్డు దుస్థితిపై సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు

**తుంగతుర్తి. సెప్టెంబర్ 6. ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రంలోని తుంగతుర్తిమద్దిరాలకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయమై అధ్వానంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞాన సుందర్ ఇటీవల విన్నవించారు. ఈ మేరకు తక్షణమే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం జిల్లా రోడ్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారామయ్య అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి గుంతలమయంగా మారిన రోడ్డును పరిశీలించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రోడ్డు వెడల్పు పనులకు నిధులు మంజూరు కావడం జరిగిందని, దెబ్బతిన్న ప్రాంతంలో 300 మీటర్ల మేరకు సీసీ రోడ్లు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అన్నెపర్తి జ్ఞాన సుందర్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో మెయిన్ సెంటర్ అధ్వానంగా తయారైందని, దీంతో స్థానిక వాహనదారులు, ప్రయాణికులు రోడ్డుపై ప్రయాణించాలంటేనే భయపడుతున్నారని, ప్రయాణికులకు గాయాలైన ఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. 2024లో ఈమెయిన్ రోడ్డు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు చేసినప్పటికీ కూడా ముందుకు రాని పరిస్థితి ఉందన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో కోర్టుకు హాజరు కావాల్సిన వ్యక్తికి ఇటీవల రోడ్డుపై పడి గాయాలయ్యాయి అని అన్నారు. ఈ విషయంపై బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పందించి సీఎం రేవంత్ రెడ్డికి, ఆర్అండ్బీ మంత్రికి, ఆర్అండ్బీ సీఈకి, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి విన్నవించామన్నారు. నాలుగు రోజుల్లో స్పందించకపోతే మళ్లీ సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఎంతవరకైనా పోరాడుతామన్నారు. నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపట్టకపోతే సీఎంకు, సంబంధిత మంత్రికి, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ పద్మావతి, ఏఈ యుగంధర్, కాంట్రాక్టర్ రామ్మోహన్ రావు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సెక్రటరీ రవికుమార్, తెలంగాణ సామాజిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షుడు సురేష్, ఎన్ఎస్యూఐ నాయకులు కొండ రాజు, కాంగ్రెస్ నాయకులు పెదబోయిన అజయ్, కటకం సూరయ్య, బత్తుల జలంధర్. కటకం శీను. బొంకూరి నాగయ్య.అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఫిజియోథెరపీ పరీక్షలు



**తిరుమలగిరి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త.**

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఫిజియోథెరఫి పరీక్షలు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో నిత్య ఫిజియోథెరపి క్లినిక్ నందు ఫిజియో థెరపి డే సందర్భంగా 10 రోజులపాటు ఉచితంగ డా. జి. సురేష్ కుమార్ చే ఫిజియో థెరపి, పరీక్షలు అందించబడును అని లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్ తెలిపారు. ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు అదేవిధంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు సేవ చేయడమే లైన్స్ క్లబ్ లక్ష ్యమని అదే కాకుండా ఎలాంటి సేవా కార్యక్రమాలైనా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో క్లబ్ సభ్యులు లయన్ ,డా డి రమేష్ నాయక్,లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, లయన్ గిరిగౌడ్, లయన్ డా జి సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు సన్మానం.

**తిరుమలగిరి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త.**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఎంపీపీ ఎస్ తిరుమలగిరి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సం ఘనంగా నిర్వహించారు ఉపాధ్యాయ దినోత్సవం గురించి విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు . ఉద్యోగం పొందిన 11నెలల కాలంలోనే పాఠశాల అభివృద్ధిలో మరియు పాఠశాలలోని పూర్వ ప్రాథమిక విద్యార్థినీ విద్యార్థుల ఆలనా పాలన చూస్తూ ఆ చిన్నారులందరికి ఆటపాటలతో విద్యని అందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయుడు తుప్పతి గిరి ని విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో పాఠశాల పక్షాన ఉత్తమ ఉపాధ్యాయుడిగా సన్మానం చేశారు ఈ సందర్భంగా గిరి మాట్లాడుతూ ఈ సన్మానం నాలో ఉత్సాహాన్ని ఇస్తుందని ముందు ముందు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని



తెలిపాడు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. అశోక్ రెడ్డి , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కె. సత్యనారాయణ రెడ్డి , ఎన్. వెంకట్రామనర్సయ్య , బి. సౌమ్యబాయి , టి. రవీందర్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి

**సూర్యాపేట, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఐలాపురం గ్రామంలోని వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల భాగంగా ఏర్పాటుచేసిన వినాయకుని మండపంవద్దకు, శనివారం ముఖ్యఅతిథిగా చివ్వేంల ఎస్సై మహేశ్వర్. పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి. అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యూత్ సభ్యులు శాలువాలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ఎలాంటి గొడవలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో, నిమజ్జనం జరుపుకోవాలని. డీ జే లు కాకుండా, సన్నాయి మేళం , బ్యాండు, కోలాటం, భజనలు తోటి ఊరేగింపు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క .లింగయ్య, నక్క. రాజు, బోయిల వెంకటరమణ, సామ బాల్ రెడీ, దేశభని నాగరాజు, కోట వెంకటేష్, సాగర్ల వెంకటేష్, ఏకల క్రాంతి, ఎరకల వెంకటయ్య, సాగర్ల సాయి కిరణ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న రైతాంగం

**తుంగతుర్తి. సెప్టెంబర్ ప్రభాతవార్త.**



నియోజకవర్గం లోని రైతులకు యూరియా అందుబాటులో లేక నానా ఇబ్బందులు పడుతున్నారని యూరియా కోసం ఉదయం నుండి సాయంత్రం వరకు దుకాణాలు చుట్టూ రైతులు తిరగడమే సరిపోతుందని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజులుగా రైతులకు యూరియా దొరకక పిఎసిఎస్ కేంద్రాల వద్ద చెప్పులు క్యూ లైన్లు పెట్టి పడికాపులు కాసే పరిస్థితి దాపరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాలు ఎలాంటి యూరియా కొరత లేకుండా యూరియా సరఫరా చేసిందని అప్పుడు కేంద్రంలో ఉన్నది కూడా బిజెపి ప్రభుత్వమేనని అప్పుడు లేని కొరత ఇప్పుడు ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఇది పాలకుల చేతకాని తనానికి నిదర్శమని ఆరోపించారు. రైతులు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోయే పరిస్థితి దాపురించిందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో స్పందించి రైతులకు సరిపడే యూరియా అందుబాటులోకి తేవాలని నిబంధన లేకుండా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

# ఎం. పి. టీ. సి, జడ్. పి టీ సి ఎన్నిక పోలింగ్ కేంద్రాల మరియు ఓటర్ జాబితా ముసాయిదా ప్రదర్శన

**జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 06:(ప్రభాత వార్త )**



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఎం పి టీ సి, జడ్ పి టీ సి ఎన్నికకు సంబందించిన పోలింగ్ కేంద్రాల మరియు ఓటర్ల జాబితాల ముసాయిదాను అర్వపల్లి ఎం. పి. పి ఆఫీస్ లో ప్రదర్శిన్నడ జరిగింది. ఈ సందర్భంగా ఎం పి డి వో గోపి మాట్లాడుతూ మండలంలో ఎం పి టీ సి 8,పోలింగ్ స్టేషన్లు 48,మొత్తం ఓటర్ల సంఖ్య 24,615 ఇందులో పురుషులు 12,157మరియు మహిళలు 12,458 మంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ రామకృష్ణ,ఏఈపిఆర్ కుమారస్వామి, సీనియర్ అసిస్టెంట్ నరసింహరాజు, సివోలు, వో యస్ యస్ లు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి

.ఎస్సై మహేశ్వర్.

**సూర్యాపేట, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఐలాపురం గ్రామంలోని వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల భాగంగా ఏర్పాటుచేసిన వినాయకుని మండపంవద్దకు, శనివారం ముఖ్యఅతిథిగా చివ్వేంల ఎస్సై మహేశ్వర్. పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి. అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యూత్ సభ్యులు శాలువాలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ఎలాంటి గొడవలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో, నిమజ్జనం జరుపుకోవాలని. డీ జే లు కాకుండా, సన్నాయి మేళం , బ్యాండు, కోలాటం, భజనలు తోటి ఊరేగింపు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క .లింగయ్య, నక్క. రాజు, బోయిల వెంకటరమణ, సామ బాల్ రెడీ, దేశభని నాగరాజు, కోట వెంకటేష్, సాగర్ల వెంకటేష్, ఏకల క్రాంతి, ఎరకల వెంకటయ్య, సాగర్ల సాయి కిరణ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న ఉపాధ్యాయులు

*బీబీనగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*

:ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాల్లో విజ్ఞానజ్యోతి వెలిగిస్తున్నారని వారి సేవలు ఎన్నటికీ మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని హారిక హై స్కూల్ 37వ వార్షికోత్సవ, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. హారిక హై స్కూల్ యాజమాన్యం 37 సంవత్సరాలుగా మండల పరిసర ప్రాంతాల ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు ఉత్తమ విద్యనందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతూ దేశ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములుగా చేయడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో హారిక హై స్కూల్ యాజమాన్యం మరి ఎందరో విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. చదువు ఒకటే విద్యార్థుల తలరాతలు మారుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ భావితరాల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆచరించి చూపిన ఆదర్శాల నుంచి



స్ఫూర్తిని పొందుతూ ఎందరో మహానుభావులు ఉపాధ్యాయ వృత్తికి పునరంకితమోతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి హారికా పురస్కారాలు అందజేశారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇ. శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీ ్మనారాయణ మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ హారికా హై స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ ఉపాధ్యాయులు ఇ. హారిక, లక్ష్మీ ్మ సుధా, అనురాధ, భవ్య, భవాని హసీనా, మాధురి, అశ్విని, మోనిక, లావణ్య, సునీత, త్రివేణి, మొనిక, విద్యార్థుల తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కర్షకుల కన్నీళ్లు ఇప్పట్లో తొలిగేనా

*గుండాల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*

దొరకని బస్తాలుతప్పని తిప్పలు
ఆరి గోసలు పడుతున్న అన్నదాతలు
క్యూలైన్లలో చెప్పులు పెడుతున్న రైతులు
పోలీస్ పహరాలోనే యూరియా పంపిణీ

యూరియాతిప్పలు ..ఎరువుల కోసం రైతుల పోరాటం ఆగడం లేదు..వరుణదేవుడుకరుణించడంతో కర్షకుల కన్నీళ్లు తొలగిపోతున్న తరుణంలో మూలిగేనక్కపై తాటిపండు పడ్డ చందనంగా చెంతనే సాగనీటి వనరులు ఉన్న యూరియా సరఫరా పరిస్థితి సక్రమంగా లేకపోవడంతో నిత్యం రైతు కుటుంబాలు బస్తా యూరియా కోసం యాదాద్రి జిల్లాలో రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించింది. రైతు కష్టాలు అన్నీ తీరినా, ఎరువుల సమస్య మాత్రం తరచుగా కొత్త తిప్పలతో రైతాంగాన్ని అల్లాడిస్తోంది. ఈ సీజన్‌లో వర్షాలు అనుకూలంగా కురవడంతో పంటలు పుష్కలంగా పెరిగినా, యూరియా కొరత పంటల భవిష్యత్తును మసకబారుస్తోంది. ఇది ఇలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోనిఅడ్డగూడూరు ,మోత్కూరు, గుండాల, ఆత్మకూరు, వలిగొండ తదితర మండలాల్లో యూరియా బస్తాలు దొరక్క అన్నదాతలు పడరాని ఫ్లాట్లుపడుతున్నారు . పోలీసుల పహారాలో టోకెన్ల విధానంలో ఒక్క రైతు ఒక్క బస్తా యూరియాను పొందాల్సిన వాతావరణం నెలకొన్నది.ఎరువుల కోసం అంతులేని క్యూలుజిల్లాల వారీగా సహకార సంఘాల గోదాముల వద్ద యూరియా కోసం అర్ధరాత్రి నుంచే రైతులు క్యూలో నిలబడటం సాధారణమైంది. తాగునీరు, ఆహారం లేకపోయినా బస్తా యూరియా కోసం రైతులు కష్టపడుతున్నారు. కొందరు రైతులు చెబుతున్నట్టుగా ఒక బస్తా కోసం 6,7 గంటలు నిలబడిన, చివర్లో స్టాక్ అయిపోయిందని నిర్వాహకులు చెబుతుండడంతో దిక్కుతోచక కర్షకులు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడాల్సిన పరిస్థితి తలెత్తింది.డిమాండ్-సరఫరా లోటు..ఈ లోటు



వల్లే ప్రతి జిల్లాలోనూ రైతులు ఇబ్బందులు పడు తున్నారు. రైతుల డిమాండ్ అనుగుణంగా గత 15 రోజుల నుంచి యూరియా సరఫరా ఆశించిన స్థాయిలో లేకపోతె ఉండడంతో నిత్యం అన్నదాతలు సహకార సంఘాల వద్ద గంటల తరబడి క్యూలైన్లల్లోనిలబడాల్సిన దుస్థితి నెలకొన్నది . ఒక లారీ యూరియాను 2,3 సహకార సంఘాలు దిగుమతి చేయాల్సిన పరిస్థితి జిల్లాలో నెలకొన్నది. కేంద్రం నుంచి సరఫరా ఆలస్యంగా రావడం, రవాణా సమస్యలు, మరింత తీవ్రమయ్యేలా చేస్తున్నాయి.రైతుకు ఒక్క బస్తానే..ఒక ఎకరానికి కనీసం రెండు బస్తాలు కావాలి,కానీ ఒక బస్తా కంటే ఎక్కువ ఇవ్వడం కుదరదంటున్నారు. మిగతా అవసరాన్ని బజార్లో కొనమంటున్నారని పలు రైతులు ఆరోపిస్తున్నారు.పంట పెరుగుదలలో యూరియా కీలకం. అది లేకపోతే పంట సగం దిగుబడే ఇవ్వదు. సమస్యను సత్వరగా పరిష్కరించాలి...రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై బాద్యతలు మోపుతోంది. సరఫరా తక్కువగా రావడం వల్ల తాత్కాలిక సమస్య ఏర్పడిందని,త్వరలోనే కొత్త స్టాక్ వస్తుందని అధికారులు చెబుతున్నారు. కానీ రైతులు మాత్రం ప్రతి ఏడాది ఇదే చెబుతారు. కానీ చివరికి మా పంటే నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరుణదేవుడు వరమిచ్చినా, ప్రభుత్వాల నిరక్ష ్యల్ల రైతును మరోసారి కష్టాల్లోకి నెడుతోంది. పంటలకు తగిన ఎరువులు సమయానికి అందకపోతే, కర్షకుడు మళ్లీ అప్పుల చక్రంలో ఇరుక్కునే ప్రమాదం ఉంది.

## సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలి

*రామన్నపేట, సెప్టెంబర్ 6ప్రభాతవార్త:*

రైతాంగానికి సరిపడా సకాలంలో యూరియాను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సిపిఎం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం మండల వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీ ఖాన్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గత 20 రోజులుగా యూరియా సకాలంలో సక్రమంగా రాకపోవడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారని, అందరికీ సరిపడా యూరియా అందించడం కోసం వ్యవసాయ అధికారులు వ్యవసాయ సహకార సంఘం నిర్వాహకులు కృషి చేయాలని విన్నవించారు. ఇప్పటికే వరి ఇతర పంటలకు యూరియా అందకపోవడంతో పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగే సోములు, తొలుపునూరి శ్రీనివాస్,మునికుంట్ల లెనిన్, శానాగొండ వెంకటేశ్వర్లు, బావండ్లపల్లి సత్యం,బండ జగన్మోహన్ రెడ్డి, శానాగొండ రాము, జనపాల లక్ష ్మణ్, జల్లెల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ న్యాయం అందుబాటులో ఉంటుందిలోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి



*రామన్నపేట, సెప్టెంబర్ 06 ప్రభాతవార్తప్రతి*

రామన్నపేట సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అదనపు జూనియర్ సివిల్ కోర్టు జడ్జిలు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రామన్నపేట కోర్టు ప్రాంగణంలో ఈ నెల 13 న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేయనున్నట్లు, ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ లోక్ అదాలత్ ద్వారా రాజీ సాధ్యమయ్యే అన్ని క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ట్రాఫిక్ చలానా కేసులు, ఎక్సైజ్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు , కోర్టు వద్దకు రాకుండా ఉన్న బ్యాంకు, ఛిట్ ఫండ్, టెలిఫోన్ సంస్థల బాకీ వివాదాలు, ఫ్రీ లిటిగేషన్ కేసులను కూడా పరిష్కరించుకునే అవకాశం ఉన్నదని అన్నారు. ఈ లోక్ అదాలత్ ద్వారా న్యాయస్థాన పరిష్కారంతో అన్ని తేలిక, త్వరిత తీర్పును అందించబడునని పార్టీలు, న్యాయవాదులు, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తగు సహకారం అందించగలరని తెలిపారు.

# చౌటుప్పల్ వార్త



## క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతుల అందచేత



*మాడుగులపల్లి, సెప్టెంబర్ 06ప్రభాత వార్త*

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, బాల, భాలికలకు, అండర్ 17,అండర్ 14 విభాగం లో ఖో, ఖో, కబడ్డీ, వాలీబాల్ మండల స్థాయి క్రీడలలో పాల్గొని, గెలుపొందిన పాఠశాల విద్యరులకు, మండల విద్యాధికారిణి సీ ఎచ్ వెంకటమ్మ చేతుల మీదుగా, కబడ్డీ,అండర్ 17,అండర్14 విభాగంలో, అగామోత్కూర్ పాఠశాల విద్యార్థులకు, ఖో, ఖో అండర్ 17,అండర్ 14 విభాగం లో కన్నెకల్, పాములపాడు పాఠశాల విద్యార్థులు, వాలి బాల్ అండర్ 17,అండర్ 14 విభాగం లో పాముల పాడు, ఆగామోత్కూర్ విద్యార్థులు గెలుపొందగా, బహుమతును ప్రదానం చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ, గెలుపు ఓటములు సహజమని,అందరు చక్కటి ప్రతిభ కనబర్చారాని, ఓటమితో నిరాష చెందకుండా,భవిష్యత్ లో, క్రీడలలో చక్కటి ప్రతిభ కనబర్చాలని, ఈ పోటీలలో గెలుపొందిన వారు, నియోజకవర్గంస్థాయి లో పాల్గొననున్నట్లు తెలిపారు.కార్యక్రమం కన్నెకల్ ఫిజికల్ డైరెక్టర్ యుగేందర్ రెడ్డి, పాములపాడు ఫిజికల్ డైరెక్టర్ కస్తూరి రవీందర్, ఆగామోత్కూర్ ఫిజికల్ డైరెక్టర్ గురువయ్య, మాడుగులపల్లి కస్తూర్బా వ్యాయామ ఉపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా విడుదల

*వేములపల్లి,సెప్టెంబర్ 6ప్రభాతవార్త*

తెలంగాణ ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ ప్రకారం ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉన్నట్టయితే తెలుపవచ్చునని వేములపల్లి ఎంపీడీవో దండ జితేందర్ రెడ్డ శనివారం ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎంపీటీ సీ/ జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితాను, వేములపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. అట్టి జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 6 తారీకు నుండి.9 తారీఖు వరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చు అని ఆయన తెలిపారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం

*రామన్నపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*

కేంద్రంలోని క్రిష్ణవేణి పాఠశాల లో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను అత్యంత భక్తిశ్రద్ధలతో సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి మాట్లాడుతూ సమాజంలో గురువు పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. సమాజ సంస్కరణ ఉపాధ్యాయుల భుజస్కంధాలపై ఉందన్నారు. అనంతరం వివిధ పోటీలలో పాల్గొని విజేతలైన ఉపాధ్యాయులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



## జర్నలిస్ట్ భాస్కర్ కు అంతిమ వీడ్కోలు

### రూ. 50 వేలు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి
### ఆయన సేవలు స్మరిస్తూ ఫ్లెక్సీ కి పాలాభిషేకం





**మిర్యాలగూడ. సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ (టీవీ!!5) దండ భాస్కర్(51) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. కాగా శనివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగువెల్లి అమరేందర్ రెడ్డి. ఓయూ జేఏసీ కన్వీనర్ మంద వినోద్. బిక్కి నరేందర్ బాబు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ చిలుకూరి బాలు, రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, తలకొప్పుల సైదులు, 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి. గోవర్ధన చారి. తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, పుట్టపాక శ్రీనివాస్ యాదవ్. గుడిపాటి కోటయ్య యాదవ్. వెంకన్న యాదవ్. శ్రీనివాస్ యాదవ్ లుఈదులగూడ వద్దకు చేరుకొని భాస్కర్ పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి భాస్కర్ కుటుంబానికి రూ. 50 వేలు తక్షణసాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సుదీర్ఘకాలం పాటు జర్నలిస్టుగా అతను అందించిన సేవలకు గౌరవంగా తనవంతు బాధ్యతగా ఆర్థిక సాయం అందజేశామని... వారి పిల్లల భవిష్యత్తుకు తాను అండగా ఉంటానని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు శ్రీధర్ రూ. 10 వేలు, చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి రూ. 10 వేలు, మరో ఇద్దరు 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఫ్లెక్సీ కి పాలాభిషేకం అందరితో కలిసి పోతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేశారని ఆయన సేవలను స్మరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భాస్కర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా మిర్యాలగూడ, నల్గొండ జిల్లా కేంద్రానికి చెందిన జర్నలిస్టు మిత్రులు, ప్రజా సంఘాల నేతలు ఈదులగూడ నుంచి మున్సిపాలిటీ ఆఫీస్, టాకా రోడ్డు మీదుగా స్మశాన వాటిక వరకు ర్యాలీ చేపట్టారు. నేస్తం ఇక సెలవు అంటూ సహచర మిత్రునికి కన్నీటి వీడ్కోలు పలికారు.

## రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలి



**తిరుమలగిరి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

మాలలకు అనుబంధ కులాలకు తీవ్ర అన్యాయం చేస్తున్న రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని మాల మహానాడు తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి శేఖర్ అన్నారు శనివారం నాడు విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. జీ. వో. 99నీ వెంటనే రద్దు చేయాలని రోస్టర్ పాయింట్ 22 నుండి 16కి తగ్గించాలని. వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ రోస్టర్ విధానంతో మాల అనుబంధ కులాల విద్యార్థులు. విద్య. ఉద్యోగ సీట్లలో తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈనెల 8న రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ను ముట్టడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు పెరమళ్ళ జానీ. ప్రమోద్. మద్దెల ప్రభుదాస్ పెరుమాళ్ళ దావీద్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు ప్రతి పేద కుటుంబానికి లాభం

**మోత్కూర్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల బీజేపీ పాలడుగు గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ, నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని తెలిపారు.దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని, పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి అన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదన్నారు. దసరా-బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్ ఇచ్చారని, పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా జీఎస్టీ పన్నుల భారాన్ని తగ్గించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ మోర్చా కొంపెల్లి గణేష్, గ్రామ బూత్ అధ్యక్షులు, ముక్కామల గణేష్, ఆళ్ల శివప్రసాద్, కందికట్ల అజయ్,శివరాత్రి జేనేష్, రాజు, సుందర్, ప్రవీణ్, హరిబాబు, పల్లాపు హరీష్,బరిగెలశేఖర్, బరిగెల పుల్లయ్యా, గుణగంటి అలేందర్, శ్యామల నరేందర్, వెండి శ్రీహరి, తదితరులు పాలభిషేకం చేశారు.

## గణేష్ నవరాత్రోత్సవలలో వేలంలో లడ్డును దక్కించుకున్న మాజీ ఎం. పి. టీ. సి., సర్పంచ్

**జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 06:(ప్రభాత వార్త )**



అర్వపల్లి గ్రామంలో ముదిరాజ్ కాలనీలు 1,2 లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో మాజీ ఎం. పి. టీ. సి. కనుకు పద్మశ్రీనివాస్ మరియు మాజీ సర్పంచ్ భైరబోయిన సునీతరామలింగయ్య గార్లు లడ్డును దక్కించికొని ఆ ఆది దేవున్ని ఆశీస్సులు తీసుకొన్నారు. అదే విధంగా గోల్డ్ పేస్ కాలనీ గణేశుని లడ్డును ఈదుల భగత్ దక్కించు కొన్నారు. ఈ కమిటీ సభ్యులు లడ్డు విజేతలను,విగ్రహ దాతలను మరియు పూజలకు సహకారం అందించిన దాతలను సన్మానించారు. తర్వాత ప్రశాంతంగా శోభయాత్రను కోలాటం, అట పాటలు, నృత్యలతో నిర్వహించి తర్వాత స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంచానీయ సంఘటనలు జరగకుండా యస్. ఐ. ఈట సైదులు గారు మరియు పోలీస్యంత్రాంగం కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నారు.

## మాజీ జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్



**బొమ్మలరామారం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

:మాజీ జెడ్పిటిసి సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ చిర్ల స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎల్ హెచ్ పి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు వినోద్ నాయక్, మండల ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు కృష్ణా నాయక్, యువజన శాఖ అధ్యక్షులు పరమేష్ నాయక్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి,మాజీసర్పంచ్ నవీన్ గౌడ్, మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్,అరుణ్ నాయక్, నరేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జిట్టా బాలకృష్ణారెడ్డి వ్నర్ధతి వేడుకలు

**వలిగొండ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

: స్థానిక ప్రధాన కూడలిలో శనివారం తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రథమ వ్నర్ధతి సందర్భముగా అభిమానులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండలంలోని టేకులసోమారంలోని సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో వికలాంగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బడుగు సత్యనారాయణ, చిలుగూరి సత్తిరెడ్డి, పనుమటి దామోదర్ రెడ్డి, కంకల కిష్టయ్య, రాహూప్, మస్క నర్సింహా, నానచర్ల రమేష్, అఫ్రోజ్, బొల్లు శ్రీను, కంకల శ్రీనివాస్, కూర వెంకన్న, మైసోల్ల మత్స్యగిరి, పలుసం రాజు, సమ్మద్, బత్తిని రవీందర్, పబ్బు స్వామీ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**భువనగిరి రూరల్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**



భువనగిరి పగిడిపల్లి రైల్వే స్టేషన్ల మధ్య దిగువ లైన్ లో గురువారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తి (50) రైలు బండి కింద పడి గాయపడి ఉండగా రైల్వే పోలీసులు భువనగిరి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవల నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు తెలిపినట్లు, అట్టిశవమును గాంధీ ఆసుపత్రి మార్చురీలో భద్రపరచడమైనది రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు తెల్లని మీసాలు, గడ్డం, నల్లని జుట్టు,నీలం కలర్ చొక్కా నలుపు రంగు పాయింటు ధరించి సుమారు 5.5 కలిగి ఉన్నాడని ఆచూకీ తెలిసినవారు రైల్వే పోలీస్ భువనగిరి ఇంచార్జ్ జె కృష్ణారావు 9848222169 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోది చిత్రపటానికి పాలాభిషేకం

**వలిగొండ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

:రైతులకు, పేదలకు, మహిళలకు ఉపయోగపడే వస్తువుల పైన జీఎస్టీ తగ్గింపుకు హర్షిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోది చిత్రపటానికి పాలాభిషేకం భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బో ళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనపరంగా పేద ప్రజల స్థితిగతులకు అనుగుణంగా పరిపాలన సాగించడం ఈ దేశ ఆర్థిక పురోగతికి నిదర్శనంఅని, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి, సిఎన్ రెడ్డి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బంధారపు రాములు ,కందుల తానేష, మంద నరసింహ, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల రామనర్స్, మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చ గిరి, బోడిగి ఆనంద్, మండల నాయకులు రావుల పద్మా రెడ్డి , ఆవుల శీను,లోడే లింగస్వామి , గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, రేగురి అమరేందర్, ఎదురు గట్లవెంకటేశం, పల్లెర్ల నరసింహ, బోధుగుల భాగ్యమ్మ , మందడి రంజిత్ రెడ్డి, అమనగంటి శివ, కొత్త రామ చంద్రం, మాటూరు పెద్ద కిట్టు, ఎర్రవోలు జంగయ్య, కీర్తి వెంకటేశం, రేగుశ్రీధర్, జనార్దన్ రెడ్డి, వేనురెడ్డి, రాజేశ్వర చారి , రామకృష్ణ, లాలయ్య, లింగస్వామి, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మోతె పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ

**మోతె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త.**



.మోతె పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ శ్రీధర్ రెడ్డి శనివారం సందర్శించారు. స్టేషన్ రికార్డులు, కేసుల పురోగతిని పరిశీలించి సిబ్బందితో సమావేశమయ్యారు. ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడంతో పాటు స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మోరీలను నిర్మించాలని కమిషనర్ కు వినతి పత్రం

**మోత్కూర్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

మోత్కూర్ మున్సిపాలిటీలోని పద్మశాలి కాలనీలో మోరీలు లేక దోమలు పందులు కుక్కలు స్వైర్య విహారం చేయడంతో ఆ కాలనీ లో ఉండే మేము రోగాల బారిన పడుతున్నాము అని శనివారం మోత్కూరు మున్సిపల్ కమిషనర్ కు పద్మశాలి కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ మోరీలు కట్టించి మా పద్మశాలీలను రోగాల భారీ నుండి కాపాడాలని ఈ సందర్భంగా తెలియజేశారు.మోత్కూర్ చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు వంగరి రాములు దుస్స బిక్షపతి కొంగరి శ్రీను రేగోటి అంజయ్య పసునూరి రమేష్ ఆకుపత్తిని పాండు ఎలేందర్ మహిళలు కొంగరి అంబా బాయ్ కొండ రమ పసునూరి రామలక్ష్మి ృ తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు

# వంటలను వడ్డించడంలో కచ్చితంగా మెనూ పాటించాల్సిందే

జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

<u>భువనగిరి ,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:</u>





ప్రతి రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని కేజీబీవీ స్కూల్,కాలేజీ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు...వంట గదిని పరిశీలించారు. ఈరోజు మెనూ ప్రకారం విద్యార్థులకి వంట చేసిన కర్రీస్ ను,భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం టమాట, గుడ్డు కర్రీ చేయాలి కదా, ఎందుకు చేయలేదని ఎస్ఓ ని అడిగితే గుడ్లు టెండర్ తీసుకున్న వ్యక్తి సరఫరా చేయడం లేదని తెలిపారు.వెంటనే సంబధిత టెండర్ దారుడితో కలెక్టర్ ఫోన్ లో మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు, త్వరలో గుడ్లు సరఫరా చేయిస్తానని సంబంధిత వ్యక్తి చెప్పడం జరిగింది. వంట గది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ మంచిగాచదువుకుంటున్నారా, టీచర్లు విద్యాబోధన అర్థమయ్యేలా చెప్తున్నారా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలన్నారు. ప్రతిరోజు భోజనం ఎలాఉందనిఅడిగతెలుసుకున్నారుస్కూల్ వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు. స్కూల్ లో ఏమైనా సమస్యలు ఉన్నయా అని విద్యార్థుల అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సమస్యలు ఏమి లేవని, సార్ ఈ స్కూల్ బాగుందని, మా పిల్లలకు ఉపాధ్యాయులు మంచి విద్యను అందిస్తున్నారని, స్టడీ కూడా బాగుందని తెలిపారు. మీ తల్లిదండ్రులు మీ పై ఎన్నో ఆశలతో స్కూల్, కాలేజీలకు పంపిస్తున్నారని, మీరు ఉన్నత స్థానంలో ఉంటే సంతోషపడతారని అన్నారు. మంచిగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి స్తున్నానని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించే తరహాలో పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విడుదలైన ప్రాదేశిక ముసాయిదాఓటరు జాబితా

**జిల్లాలో 5,32,240 మంది ఓటర్లు 2,64,577 పురుషులు, 2,67,661 మంది స్త్రీ ఓటర్లుఇతరులు ఇద్దరుజిల్లాలో 178 ఎంపిటిసి స్థానాలు, 999పోలింగ్ స్టేషన్లురేపటి వరకు అభ్యంతరాల స్వీకర9న అభ్యంతరాల పరిష్కరణ,**

<u>భువనగిరి, సెప్టెంబర్ 6ప్రభాతవార్త:</u>




ఎన్నికల సంఘం షెడ్యూల్ మేరకు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో ముసాయిదాఓటర్ల జాబితాను జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు శనివారంవిడుదల చేశారు.౦ .అదే ఆలేరు మండలంలో 7 ఎంపీటీసి స్థానాలకు గాను 39 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు .ఇందులో 21537 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా ఉండగా అందులో 10501 పురుషులు, 11035 మంది మహిళా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అదే ఆత్మకూరు మండలంలో 8 ఎంపీటీ స్థానాలకు గాను 49 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 25533 మంది ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా 12,890 మంది పురుషులు, 12643 మంది స్త్రీ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది .అదే పోచంపల్లి మండలంలో 10 ఎంపీటీసి స్థానాలకు గాను 54 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు .ఇందులో 27,497 మంది ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా 13733 మంది పురుషులు, 13,764 మంది మహిళ ఓటర్లు ఓటుహక్కునువినియోగించుకోనున్నారు. అదే భువనగిరి మండలంలో 13 ఎంపీటీసి స్థానాల కు గాను 75 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 39654 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా ఉండగా 19592 మంది పురుషులు, 20062 మంది స్త్రీ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. అదే బీబీనగర్ మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలకు గాను 79 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 42,876 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా ఉండగా ఇందులో 21,299 మంది పురుషులు, 21,577 మంది మహిళా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. బొమ్మలరామారం మండలంలో 11 ఎంపీటీసి స్థానాలకు గాను 63 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 29,503 మంది ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా ఇందులో 14,631 మందిపురుషులు, 14871 మంది మహిళా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. చౌటుప్పల్ మండలంలో 12 ఎంపీటీసీ స్థానాలకు గాను 64 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు .ఇందులో 38,501మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉండగా ఇందులో 19,096 మంది పురుషులు, 19,405మంది మహిళా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. గుండాల మండలంలో 9 ఎంపీటీసీ స్థానాలకు గాను 48 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు .ఇందులో 26069 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సింది ఉంది. ఇందులో 13,152 మంది పురుషులు, 12,917 మంది మహిళా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. మోటకొండూరు మండలంలో 7ఎంపీటీసి స్థానాలకు గాను 41 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 21103మంది ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా అందులో 10,495 మంది పురుషులు, 10608 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. మోత్కూరు మండలంలో ఐదు ఎంపిటిసి స్థానాల గాను 27 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 13215 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా ఇందులో 6528మంది పురుషులు, 6687 మంది మహిళా ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. సంస్థాన్ నారాయణపురం మండలంలో 13 ఎంపీటీ సి స్థానాలకు 73 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 40,113 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా ఉండగా ఇందులో 20,151 మంది పురుషులు ,19962 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. రాజాపేట మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలకుగాను 57 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 30,236 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా ఇందులో 14,972 మంది పురుషులు, 15,264 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. రామన్నపేట మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలకు గాను 83 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు .ఇందులో 45,358మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా ఉండగా ఇందులో 22684మంది పురుషులు, 22,674 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. తుర్కపల్లి మండలంలో 10 ఎంపిటిసి స్థానాలకు గాను 55 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 27,977 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా ఉండగా ఇందులో 13846 మంది పురుషులు, 14131 మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. వలిగొండ మండలంలో 17 ఎంపీటీసి స్థానాలకుగాను 96 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 52,431 మంది ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా ఇందులో 26030 మంది పురుషులు, 26,401 మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సింది. యాదగిరిగుట్ట మండలంలో 9 ఎంపిటిసి స్థానాలకు గాను 52 పోలింగ్ స్టేషన్ల నుఏర్పాటు చేశారు .ఇందులో 27,615 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా ఇందులో13657 మంది పురుషులు,13,958 మంది మహిళా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది.

# పెద్దమ్మ, డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో మౌలిక సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు




<u>మోతె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త...</u>

మోతె మండల కేంద్రంలోని పెద్దమ్మల కాలనీ, డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో నెలకొన్న మౌలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పోరుబాటలో భాగంగా ఈ కాలనీలలో సర్వే నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు.30 సంవత్సరాలుగా పెద్దమ్మల వృత్తి చేసుకుంటూ నివసిస్తున్న 40 కుటుంబాలకు ఇప్పటికీ సొంత ఇల్లు లభించలేదని, వీరికి వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. కాలనీలలో మరుగుదొడ్లు, మురికికాలువలు లేకపోవడంతో దోమలు, ఈగలు పెరిగి ప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సీసీ రోడ్లు లేక రోడ్లు బురదమయమై వృద్ధులు, పిల్లలు నడవలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. త్రాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు వెంటనే కల్పించాలన్నారు.ఈ సమస్యల పరిష్కారానికి ఈ నెల 8న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వీధుల్లో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, దోసపాటి శ్రీనివాస్, తురుక నాగమ్మ, మేకల జగ్గయ్య, కోట రమేష్, పోశయ్య, రాములు, అనసూర్య, జ్యోతి, సమ్మక్క, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాలువలు పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

<u>.బొమ్మలరామారం సెప్టెంబర్ 6 ప్రభర్తవార్త :</u>





మండలంలోని మర్యాల గ్రామంలోవున్నా ఈదుల చెరువు కాలువను ఇరిగేషన్ అధికారులు శనివారం పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ చెరువులకు, కాల్వలకు మరమ్మత్తులు చేపడుతామని అన్నారు. చెరువు అడ్డంగా ఉన్న కంపచెట్ల ను తొలగించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ హభిబ్ హుదిన్, ఇరిగేషన్ అధికారులు సాయి, మధు, రామయ్య నాయకులు మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ రైతులు తోట వెంకటేశం, తంగళ్ల శ్రీనివాస్, ముత్యాల నరేందర్ రెడ్డి, వెంకటేష్, రాజు పలువు రైతులు పాల్గొన్నారు.